PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 42 సంచిక : 112 | విజయవాడ, బుధవారం 23 నవంబర్ 2022 | 6 + 8 పేజీలు వెల : 5. 50
Vol No | Vijayawada, Wedneshay 23 November 2022 | Rs

మ్యాన్ ఆఫ్ ది సిరీస్ సూర్య కుమార్

సిరీస్ విజేత భారత్
- టైగా ముగిసిన మూడో టి20

లోపలి పేజీలో..

విశాఖలో 600 రోజులకు జెఎసి దీక్షలు

లోపలి పేజీలో..

నుజ్జయిన వాహనం

ఘోర రోడ్డు ప్రమాదం

- బొలెరో, లారీ ఢీకొని ఎనిమిది మంది దుర్మరణం
- మృతులంతా ఛత్తీస్‌గఢ్‌వాసులు

ప్రజాశక్తి- చింతూరు

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది మృతి చెందారు. వారిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం... ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కొండగన్ జిల్లా నుంచి బొలెరో వాహనంలో పది మంది భద్రాచలం సీతారాముల దర్శనానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో వారి వాహనం, చింతూరు నుంచి భద్రాచలం వైపునకు ఐరన్ ఓర్ లోడుతో వెళ్తున్న లారీ... బొడ్డుగూడెం వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో, బొలెరోలోని ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మనీషా ఠాకూర్ (18), పదం సింగ్ (45), దయానిష్, కార్తీక్ తీవ్రంగా గాయపడ్డారు. వారిని తొలుత ఏడుగురాళ్లపల్లి ఆస్పత్రికి, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం ఏరియా ఆస్పత్రికి మూడు అంబులెన్సుల్లో తరలించారు. పరిస్థితి విషమించి ఆస్పత్రిలో ఠాకూర్, పదం సింగ్ మృతి చెందారు. ఈ ప్రమాదంలో బొలెరోలో ఇరుక్కుపోయిన వారిని పోలీసులు గడ్డపారలతో డోర్లను పెకిలించి బయటకు తీశారు. సంఘటనా స్థలాన్ని చింతూరు ఎఎస్‌పి మహేశ్వర్‌రెడ్డి సందర్శించి సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. చింతూరు సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ క్షతగాత్రులను ఏడుగురాళ్లపల్లి ఆస్పత్రిలో పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. మృతుల్లో ఆరుగురి పేర్లు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంలో మృతుల, తీవ్రంగా గాయపడిన వారి సెల్‌ఫోన్లు దెబ్బతినడంతో పోలీసులకు పెద్దగా వివరాలు లభించలేదు. వారి వివరాలు తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు.

గుజరాత్ మోడల్

• కీలక రంగాల్లో వెనుకబాటు • ఎన్నికల్లో చర్చనీయాంశం

న్యూఢిల్లీ : గుజరాత్ అభివృద్ధి గురించి బిజెపి నేతలు చెప్పే మాటలకు వాస్తవాలకు ఏమాత్రం పొంతన కుదరడం లేదు. గుజరాత్ మోడల్ అంటూ ఆ పార్టీ నేతలు ఊదరగొడుతుండగా, మరోవైపు దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆ రాష్ట్ర శాసనసభకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఈ అంశాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. బిజెపి నేతలు చెబుతున్న సమాచారం ప్రకారం పారిశ్రామికంగా గుజరాత్ ఎంతో అభివృద్ధి చెందింది. పెద్ద ఎత్తున విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి. ఇతర రాష్ట్రాల్లో ఏర్పాటు కావాల్సిన పరిశ్రమలను సైతం గుజరాత్‌కు తరలిస్తున్నారు. అయితే, ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే, రెండోవైపు అభివృద్ధికి కీలకమైన అనేక రంగాల్లో ఆ రాష్ట్రానిది వెనుకబాటే! ముఖ్యంగా పసిపిల్లల్లో పౌష్టికాహార కొరత, రక్తహీనత వంటి అంశాల్లో ఆ రాష్ట్రం వెనుకబడే ఉంది.. దీంతో బిజెపి నాయకులు చెబుతున్న అభివృద్ధి ఫలాలు ఎవరికి అందుతున్నాయన్న ప్రశ్న ముందుకువస్తోంది.



సర్కారుకు పట్టని చిన్నారులు...

భావి భారతానికి అత్యంత కీలకమైన చిన్నారుల ఆరోగ్యం విషయంలో గుజరాత్ ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనడానికి నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే (ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5) తాజా గణాంకాలే నిదర్శనం. 2019-20వ సంవత్సరానికి సంబంధించిన ఈ సర్వేను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసింది. దీని ప్రకారం వయసుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు, తక్కువ బరువు ఉన్న చిన్నారులు దేశ సగటుతో పోలిస్తే గుజరాత్‌లోనే ఎక్కువ. ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల్లో 39శాతం మంది వయసుకు తగ్గ ఎత్తు లేరు. దేశ వ్యాప్తంగా ఈ విభాగంలో 35.5 శాతమే ఉన్నారు. ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలు గుజరాత్‌లో 25.శాతం ఉండగా, దేశ సగటు 19.3శాతమే! వయసుకు తగిన బరువులేని చిన్నారులు 39.7శాతం మంది ఉన్నారు. 6నుండి 23 నెలలలోపు చిన్నారుల్లో 5.9శాతం మందికి మాత్రమే గుజరాత్‌లో పౌష్టికాహారం అందుతోంది. దేశ వ్యాప్తంగా ఈ సగటు 11.3శాతం ఉంది. దేశ వ్యాప్తంగానే చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించిన గణాంకాలు ఆందోళనగా ఉన్నాయి. కొన్ని రాష్ట్రాలు మెరుగైన ఫలితాలు సాధిస్తుండగా, గుజరాత్ మాత్రం దానికి భిన్నంగా తక్కువ పనితీరు చూపుతున్న రాష్ట్రాలతో పోటీ పడుతుండటం విశేషం.

కలవరపరుస్తున్న రక్తహీనత

అభివృద్ధికి మరో కొలబద్దయైన రక్తహీనతను అదుపుచేసే అంశంలోనూ గుజరాత్ పనితీరు ఆందోళనకరంగానే ఉంది. దేశ వ్యాప్తంగా ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు 67శాతం మంది రక్తహీనతతో బాధపడుతుండగా, గుజరాత్‌లో ఈ సంఖ్య ఏకంగా 80శాతానికి కొంచెం తక్కువ! ఇంత భారీ సంఖ్యలో చిన్నారులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను ప్రస్తావించడానికి, పరిష్కారం చూపడానికి పధానమంత్రి నరేంద్రమోడీగానీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌గాని సిద్ధంగా లేకపోవడం గమనార్హం. 63శాతం గర్భిణీలు, 49 సంవత్సరాల లోపు మహిళలు 65శాతం మంది రక్తహీనతను ఎదర్కుంటున్నారు. నీతి అయోగ్ వెబ్‌సైట్‌లో ఉన్న ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ సర్వే ప్రకారం అహ్మదాబాద్, సూరత్,వడోదర, దాహోడ్, బనస్కాంత జిల్లాల్లో రక్తహీనత ఎక్కువగా ఉన్నట్లు తేలింది. పారిశ్రామీకీకరణ అధికంగా జరిగిన నగరాలతో పాటు పేద, గిరిజన ప్రజానీకం అధికంగా ఉండే ప్రాంతాల్లోనూ పౌష్టికాహారం, రక్తహీనత సమస్యలుండటం గమనార్హం.

కేంద్రం మెడలు వంచితేనే రక్షణ
- 'ఏప్రిల్ 5 చలో పార్లమెంటు' సన్నాహక సమావేశంలో వక్తలు
- రాష్ట్రంలో పాదయాత్రలు, సదస్సులు నిర్వహించాలని నిర్ణయం

లోపలి పేజీలో..

రోడ్డెక్కిన రైతులు
- ధాన్యం లోడు ట్రాక్టర్లతో రాస్తారోకో

లోపలి పేజీలో..

నిలిచిన ఎగువ సగిలేరు పనులు
- రూ.95 లక్షలు చెల్లింపుల నిలిపివేత

బకాయిలు చెల్లించాల్సిందే

- ఫ్రెండ్లీ ప్రభుత్వమే అయితే సమస్యలపై వెంటనే స్పందించాలి
- రాష్ట్ర వ్యాప్తంగా కదంతొక్కిన ఉపాధ్యాయులు
- ఉమ్మడి జిల్లాల కలెక్టరేట్ల వద్ద ధర్నా
- మద్దతు తెలిపిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

మచిలీపట్నంలో ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- యంత్రాంగం

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం ఉపాధ్యాయులు కదంతొక్కారు. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల కలెక్టరేట్ల వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యాన ధర్నా చేశారు. 'మా అవసరాల నిమిత్తం మేము దాచుకున్న డబ్బుల కోసం ప్రభుత్వాన్ని ప్రాథేయపడడం ఏంటి... ఇదేనా ఫ్రెండ్లీ ప్రభుత్వం' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని బకాయిలనూ నెలలోపు చెల్లిస్తామని గత ఏప్రిల్‌లో అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, మొండివైఖరి విడనాడి సమస్యలను వెంటనే పరిష్కరించి ఫెండ్లీ ప్రభుత్వమని నిరూపించుకోవాలని నినాదాలు చేశారు. ఉమ్మడి జిల్లాల పరిధిలోని ఆయా జిల్లాల ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ధర్నా అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీల పాల్గొని మద్దతు తెలిపారు.కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద ధర్నాలో పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, నెల్లూరు కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం, మచిలీపట్నంలోని కృష్ణా జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలో కె.ఎస్.లక్ష్మణరావు, ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మాట్లాడారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పిఎఫ్, ఎపిజిఎస్ఐ, డిఎ ఎరియర్స్, సరెండర్ లీవులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్డ్ ఉపాధ్యాయుల జిఐఎస్, ఎర్నడ్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితర ఆర్థిక సంబంధమైన బకాయిలు సుదీర్ఘ కాలంగా పేరుకుపోయాయని తెలిపారు. మార్చి 2022 నాటికి అన్ని బకాయిలనూ చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదని తెలిపారు. 2022 జులైలో కొద్దిపాటి పిఎఫ్ మొత్తాలు మాత్రం చెల్లించి చేతులు దులుపుకుందని విమర్శించారు. ఎనిమిది నెలలుగా పిఎఫ్ బకాయిలు పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. బకాయిలను వెంటనే చెల్లించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేసే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. వైద్యం, అత్యవసర సందర్భాల్లోనూ పిఎఫ్, ఎపిజిఎల్ఐ రుణాలు

మిగతా 5లో

విభజన సమస్యలపై నేడు కీలక సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర కేబినెట్ సెక్రటేరియేట్ ఆధ్వర్యంలోని కేంద్ర, రాష్ట్రాల సమన్వయ కార్యదర్శి నేతృత్వంలో రాష్ట్ర విభజన సమస్యలపై బుధవారం కీలకభేటీ జరగనుంది. పెండింగ్‌లో ఉన్న అంశాల జాబితాను ఈ నెల మొదటి వారంలోనే అందించాలని కేంద్ర కేబినెట్ సెక్రటేరియేట్ రాష్ట్రాన్ని అదేశించింది. వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన 34 పెండింగ్ అంశాలు ఈ సమావేశంలో ప్రధాన అజెండాగా ఉన్నాయి. ఈ అంశాలకు సంబంధించి అప్‌డేట్ చేయాలని అక్టోబరు 31న కూడా రాష్ట్ర సిఎస్‌కు కేంద్ర కేబినెట్ సెక్రటేరియేట్ డైరెక్టర్ లేఖ రాశారు.

అస్సాం - మేఘాలయ
సరిహద్దుల్లో కాల్పులు

- ఆరుగురు మృతి

గువహటి : అస్సాం-మేఘాలయ సరిహద్దుల్లో మంగళవారం జరిగిన కాల్పుల్లో ఆరుగురు మరణించగా, అనేకమంది గాయపడ్డారు. మరణించిన వారిలో అస్సాం ఫారెస్ట్ గార్డుతో సహ ఐదుగురు గ్రామస్తులు వున్నారు. అస్సాం అటవీశాఖ అధికారులు, గుర్తు తెలియని వ్యక్తుల మధ్య జరిగిన ఈ కాల్పులపై గువహటి హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తితో దర్యాప్తునకు ఆదేశించినట్లు అస్సాం ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. వెస్ట్ కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో జిరికిండింగ్ పోలీసు స్టేషన్ పరిధిలో ముక్రో వద్ద ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. మూడుమాసాల్లోగా దీనిపై దర్యాప్తు నివేదిక అందచేయాల్సిందిగా విచారణా కమిటీని కోరింది. కలపను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రక్కును నిలువరించడానికి అటవీ శాఖాధికారుల బృందం ప్రయత్నించినప్పుడు ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోందని ప్రభుత్వం పేర్కొంది. ట్రక్కును ఆపేసినపుడు, కొంతమంది గుర్తు తెలియని దుండగులు అటవీ సిబ్బందిని ఘెరావ్ చేసి, హింసకు పాల్పడ్డారు. తమ ప్రాణాలను కాపాడుకునేందుకు అటవీ సిబ్బంది కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు పౌరులు, ఒక ఫారెస్టు గార్డు మరణించారని అస్సాం ప్రభుత్వం పేర్కొంది.

మృతుల్లో ఐదుగురు మేఘాలయ పౌరులే : సిఎం సంగ్మా

ఈ ఘటనలో ఆరుగురు చనిపోయారని, వారిలో ఐదుగురు మేఘాలయ పౌరులని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్‌రాడ్ కె.సంగ్మా తెలిపారు. అస్సాం పోలీసులు, అస్సాం ఫారెస్టు గార్డుల కాల్పుల వల్లే ఇది జరిగిందని చెప్పారు. కాల్పులు జరిగిన ప్రాంతాన్ని వెస్ట్ జైన్‌తియా హిల్స్ జిల్లాలోని ముక్రో గ్రామంగా ఆయన పేర్కొన్నారు. న్యాయం జరిగేలా చూసేందుకు అవసరమైన చర్యలన్నీ తమ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. ఈ అమానవీయ చర్యకు కారకులైన వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు. మంగళవారం ఉదయం 10.30 నుంచి 48 గంటల పాటు ఏడు జిల్లాల్లో ఇంటర్‌నెట్ సేవలను మేఘాలయ ప్రభుత్వం నిలుపుచేసింది. శాంతి సామరస్యాలకు భంగం వాటిల్లేలా సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకోకుండా నివారించేందుకే ఈ చర్య అని మేఘాలయ హోం సెక్రటరీ డైంగ్డో తెలిపారు.

తెలంగాణ మంత్రి మల్లారెడ్డి నివాసాలపై
ఐటి దాడులు

- తాటాకు చప్పుళ్లకు బెదిరేదిలేదు : మంత్రి తలసాని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ మంత్రులపై ఐటి, ఇడి దాడులు కొనసాగుతున్నాయి. మంత్రులు గంగుల కమలాకర్, తలసాని, టిఆర్‌ఎస్ ఎంపి రవిచంద్ర కుటుంబ సభ్యులకు చెందిన కంపెనీలపై ఇడి దాడులు నిర్వహించింది. పలువురు టిఆర్‌ఎస్ నాయకులకు నోటీసులు ఇచ్చారు. కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన ఇళ్లు, కార్యాలయాలపై మంగళవారం ఐటి శాఖ 50 బృందాలుగా విడిపోయి దాడులు నిర్వహించింది. మల్లారెడ్డి కుమారుడు, అల్లుడుకు సంబంధించిన ఇళ్లు, సంస్థల్లో సోదాలు చేశారు. రాత్రి ఎనిమిది గంటల వరకు ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. కొంపల్లిలోని పాం మెడోస్ విల్లాలోనూ సోదాలు చేపట్టారు. దూలపల్లిలోని మల్లారెడ్డి కళాశాలలో ఐటి అధికారులు పెద్దమొత్తంలో నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ దాడుల నేపథ్యంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు.

హైదరాబాద్‌లోని మల్లారెడ్డి నివాసం

ఐటి, ఇడి దాడులకు భయపడబోమని.. తాటాకు చప్పుళ్లకు బెదిరేదిలేదని స్పష్టంచేశారు. టార్గెట్ చేసి దాడులకు పాల్పడటం సరికాదని చెప్పారు. హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి కెసిఆర్ సమావేశమయ్యారు. తాజా పరిస్థితులపై చర్చించారు. మంత్రి మల్లారెడ్డితో మాట్లాడారు. రాజకీయ కోణంతో ఒకవ్యూహం ప్రకారమే కేంద్ర సంస్థలు దాడులు నిర్వహిస్తున్నాయని, భయపడేప్రసక్తేలేదని సిఎం మంత్రులకు ధైర్యం చెప్పారు.

డిటిహెచ్ ఛార్జీల దరువు

- ఛానల్ గరిష్ట ధర రూ.19కి పెంపు

హైదరాబాద్ : అధిక ధరలు, హెచ్చు మొబైల్ బిల్లులతో ఇప్పటికే సతమతమౌతున్న సామాన్యుడిపై డిటిహెచ్ ధరల పెరుగుదలతో మరో భారం పడనుంది. టీవీ ఛానల్ గరిష్ట ధరను రూ.19కు పెంచుతూ టెలికం రెగ్యూలేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) మంగళవారం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం నూతన టారిఫ్ ఆర్డర్ (ఎన్‌టిఒ) 2.0ని ఆమోదించినట్లు వెల్లడించింది. ఇంతక్రితం ఛానల్ గరిష్ట ధర రూ.12గా ఉంది. తాజా పెంపు దెబ్బతో పలు ఛానళ్లపై రుసుం రూ.7 చొప్పున పెరగనుంది. ఛానెల్ బండిల్ డిస్కౌం ట్లను గరిష్టంగా 45 శాతానికి పరిమితం చేసినట్లు ట్రాయ్ పేర్కొంది. గరిష్ట ధరకు లోబడి ప్రసారకర్తలు తమ ఛానెల్‌కు స్వేచ్ఛగా ధరను నిర్ణయించుకోవ చ్చని తెలిపింది. ప్రసారకర్తలు తమ చెల్లింపు ఛానెల్, బొకెల (గంపగుత్త చానెళ్ల) కూర్పులోని గరిష్ట ధరల్లోని మార్పుల వివరాలను డిసెంబర్ 16లోగా సమర్పించాలని ట్రాయ్ ఆదేశాలు జారీ చేసింది. కాగా పెంచిన కొత్త ధరలు 2023 ఫిబ్రవరి ఒక్కటో తేది నుంచి అమల్లోకి రానున్నాయని తెలిపింది. ఎన్‌టిఒ 2.0ను స్వాగతిస్తున్నామని ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ అండ్ డిజిటల్ ఫౌండేషన్ పేర్కొంది. ట్రాయ్ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బ్రాడ్‌కాస్టర్లు, డైరెక్ట్ టు హోమ్ (డిటిహెచ్) ఆపరేటర్లు పేర్కొన్నారు. ఇది వినియోగదారులపై మరింత భారం మోపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

భూ యజమాని సంతకం నిబంధన
తొలగించాల్సిందే

- 2019 కౌలు రైతు చట్టం సవరణ లేదా రద్దు చేసే వరకూ పోరాటం
- ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర మహాసభ పిలుపు
- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబు ఎన్నిక

రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

కౌలు రైతుల గుర్తింపునకు అడ్డంకిగా ఉన్న భూ యజమాని సంతకం నిబంధన తొలగించే వరకూ పోరాటం కొనసాగించాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర మహాసభ పిలుపునిచ్చింది. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో రెండు రోజులపాటు జరిగిన మహాసభ మంగళవారం ముగిసింది. సంఘం నూతన అధ్యక్షులుగా వై.రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎం.హరిబాబు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వి.శ్రీనివాసరావు, సిహెచ్.సైదులు, వి.రాజబాబు, సహాయ కార్యదర్శులుగా టి.గోపాల్, పి.రంగారావు, పివి.లక్ష్మణస్వామి, సుధాకర్, ఎం.రామాంజనేయులు, కోశాధికారిగా బి.శ్రీనివాసరావు ఎన్నుకోబడ్డారు. మొత్తం 46 మందితో నూతన కమిటీ ఎన్నికైంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 కౌలు రైతు చట్టం భూస్వాములకు కొమ్ముకాసే విధంగా ఉందని, తక్షణం ఈ చట్టాన్ని సవరించాలని లేదా రద్దు చేసి 2011 చట్టాన్ని యథాతథంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కనీస మద్దతు ధర చట్టం చేయాలని, రుణవిమోచన పథకం వర్తింపజేయాలని కేంద్రప్రభుత్వాన్ని ఈ మహాసభ డిమాండ్ చేసింది.

ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లాలి : వి.శ్రీనివాసరావు

కౌలు రైతులకు శరాఘాతంగా ఉన్న 2019 కౌలు రైతు చట్టానికి వ్యతిరేకంగా గ్రామస్థాయికి ఉద్యమాన్ని తీసుకెళ్లాలని ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మహాసభ ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, కౌలు రైతుల కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తోన్న వైఖరి వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందని, పెట్టుబడులు అమెరికాకే తరలివెళ్లే పరిస్థితి ఉందని, ఐటి రంగం పడిపోతూ ఉద్యోగాలు కోల్పోయే దుస్థితి ఏర్పడుతోందని అన్నారు. కేంద్రం నిరంకుశ పాలనకు రైతాంగం ఇబ్బందుల్లో పడుతోందని, మోడీ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించకపోవడం అన్యాయమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు, కౌలు రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తోందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన కౌల్దార్ల చట్టానికి వ్యతిరేకంగా కౌలు రైతులను చైతన్యవంతులను చేసి భారీ ఎత్తున ఉద్యమం నడపాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వం రైతు పక్షమా? భూస్వామ్యుల పక్షమా? : వి.కృష్ణయ్య

మహాసభలో ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతు పక్షమా? భూస్వామ్యుల పక్షమా? అనేది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సిసిఆర్ కార్డు మంజూరులో యజమాని సంతకం నిబంధన తొలగించే వరకు ఉద్యమం కొనసాగించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు చట్టాలను ఉన్నవారికి చుట్టాలుగా మార్చారని విమర్శించారు. ఎపి కౌలు రైతు సంఘం నాయకులు ఎం.హరిబాబు, సోమయ్య, ఎ.లక్ష్మీశైలజ, కెవిపిఎస్ నాయకులు రవి తదితరులు ప్రసంగించారు.

చాగంటికి గురజాడ అవార్డు తగదు :

- ఐద్వా అభ్యంతరం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహిళలను అవమానపరిచే చాగంటి కోటేశ్వరరావుకు గురజాడ సమాఖ్య పేరుతో వార్షిక అవార్డును ఇవ్వడం తగదని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. మనుషులను ప్రేమించాలన్న అద్భుత ఆలోచనలతో గురజాడ రచనలు చేశారని, మహిళలను హింసించాలనే కోణంలో చాగంటి ప్రవచనాలు చేస్తున్నారని అటువంటి వ్యక్తికి గురజాడ అవార్డు ఇవ్వడం సరికాదని తెలిపారు. ఆయనకు అవార్డు ఇవ్వడం అంటే ఆధునిక చరిత్రను స్త్రీలు పునర్లికిస్తారన్న గురజాడను అవమానించడమేనని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతికశాఖ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు.

పోలీసు సంక్షేమ సంఘం వెనకున్నదెవరు?

- వర్ల రామయ్య

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అధికార పార్టీ నేతలు బూతు పురాణం వల్లె వేసినప్పుడు మౌనం వహిస్తూ ప్రతిపక్ష నేతలు నోరుజారితే..దానిని తమ అధినేత చంద్రబాబు ఖండించినా ఎపి పోలీసు సంక్షేమ సంఘం విమర్శలు చేయడం సమంజసం కాదని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరిలోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ సంఘం వెనుక ఎవరున్నారో చెప్పాలని నిలదీశారు. సిఐడి చీఫ్ సునీల్ కుమార్ చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, ఆయనపై ఆ సంఘం నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని వర్ల ప్రశ్నించారు. పోలీసుల సంక్షేమం కోసం పాటుపడాల్సిన ఆ సంఘం, అధికార పార్టీకి ఇబ్బంది కలిగినప్పుడే స్పందిస్తుండటం దేనికి సంకేతమని వర్ల ప్రశ్నించారు. రాజకీయాల్లో తలదూర్చి బలిపశువులు కావద్దని హితవు పలికారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

సచివాలయ సిబ్బంది ప్రొబేషన్ డిక్లేర్‌కు ఫెడరేషన్ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రెండో విడతలో ఉద్యోగాలు పొంది రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విజయవాడలోని ఎపి ఎన్‌జిఓస్ అసోసియేషన్ భవనంలో మంగళవారం రాష్ట్ర కమిటీ సమావేశం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి జానిపాషా అధ్యక్షతన జరిగింది. సచివాలయ ఉద్యోగుల బదిలీలు వెంటనే చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ భహరి, పివి కిరణ్‌కుమార్ పలువురు నేతలు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డిలో పెరిగిపోతున్న అభద్రత

- చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి జగన్ సభల నేపథ్యంలో విధిస్తున్న ఆంక్షలపై టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో స్పందించారు. ముఖ్యమంత్రి సభలో పాల్గొనేందుకు వచ్చిన మహిళలు 'నల్ల రంగు చున్నీ' ధరించారంటూ వారిని అడ్డుకొని చున్నీలను తీయించడం దారుణమని ఆయన మంగళవారం ట్వీట్ చేశారు. ఇప్పటికే పరదాలు, బారికేడ్ల మధ్య పర్యటనలకు వెళుతున్న ముఖ్యమంత్రి..ఇప్పుడు మరింతగా అభద్రతకు గురౌవుతున్నారని పేర్కొన్నారు. 'బురఖాలు వేసుకున్న ముస్లిం మహిళలను సభలోకి రానివ్వరా? గొడుగులు చూసినా ఎందుకు అంత భయం' అని ఆయన ప్రశ్నించారు. ఇదంతా భద్రత చర్యల్లో భాగంగా చేసినది కాదని, ప్రజల్లో పెల్లుబుకుతున్న వ్యతిరేకతను చూసి జగన్ అభద్రతకు గురి కావడం వల్ల చేస్తున్న దారుణాలని ఆయన పేర్కొన్నారు.

మెడికల్ బిల్స్ స్థితిపై విచారణ : ఎపిటిఎఫ్ డిమాండు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉపాధ్యాయులకు సంబంధించి 1600 మెడికల్ బిల్లులకు సంబంధించిన వివరాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎపిటిఎఫ్ డిమాండు చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకవైపు మెడికల్ రీయింబర్స్ బిల్లులు తాము ఇచ్చేశామంటూ విద్యాశాఖ చెబుతుండగా.. అందలేదని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చెబుతోందని దీనిపై విచారణ జరపాలని వారు కోరారు.

విశాఖలో 600 రోజులకు జెఎసి దీక్షలు

- స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని ఆపండి
- మోడీకి రాష్ట్ర ప్రయోజనాలు పట్టడం లేదు
- అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల నాయకులు

మోడీ ఫ్లెక్సీని దగ్ధం చేస్తున్న జెఎసి నాయకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపాలని విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. విశాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలు కేంద్ర ప్రభుత్వానికి పట్టడం లేదని ఆగ్రహించారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జెఎసి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు మంగళవారంనాటికి 600 రోజులకు చేరాయి. ఈ సందర్భంగా వందలాది మంది నల్ల వస్త్రాలు ధరించి, నల్ల జెండాలు చేబూని మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. దీక్షా శిబిరం ఎదురుగా ఉన్న రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి, ప్రధాని మోడీ ఫ్లెక్సీని దహనం చేశారు. అనంతరం జరిగిన సభలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్.. మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తోందని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించొద్దని వందల రోజులుగా ఉద్యమిస్తుంటే, ఈ నెల 11, 12 తేదీల్లో విశాఖ పర్యటనకు వచ్చిన ప్రధాని మోడీ దీనిపై నోరు మెదపకపోవడం దారుణమన్నారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రం వెళ్లి సింగరేణి కాలరీస్‌ను ప్రయివేటుపరం చేయబోమని ప్రకటించడం బిజెపి రాజకీయ అవకాశవాదాన్ని వెల్లడిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు, విశాఖ ప్రజల మీద ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా రాష్ట్ర బిజెపి నేతలు, ప్రజా ప్రతినిధులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణను నిలుపుదల చేయించాలన్నారు. లేనిపక్షంలో తమ పదవులకు రాజీనామా చేసి ఉద్యమంలో భాగస్వాములు కావాలని డిమాండ్ చేశారు. వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపిని నిలదీయకపోవడం శోచనీయమన్నారు. ఈ మూడు పార్టీలూ మోడీతో మైత్రి కోసం వెంపర్లాడుతున్నాయని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకూ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు కుమార్, నాగభూషణం, పడాల రమణ, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, ఎన్.రామారావు, వై.మస్తానప్ప సహా పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేంద్రం మెడలు వంచితేనే రక్షణ

- 'ఏప్రిల్ 5 చలో పార్లమెంటు' సన్నాహక సమావేశంలో వక్తలు
- రాష్ట్రంలో పాదయాత్రలు, సదస్సులు నిర్వహించాలని నిర్ణయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేట్ల జపం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ మెడలు వంచాలని సిఐటియు, వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. 2023 ఏప్రిల్ 5న నిర్వహించనున్న చలో పార్లమెంటు సన్నాహక సమావేశం మంగళవారం విజయవాడ బాలోత్సవ భవన్లో జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్, సిఐటియు జాతీయ కార్యదర్శి సాయిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు దడాల సుబ్బారావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య, సీనియర్ నాయకులు వై కేశవరావు, సిఐటియు నాయకులు పి అజయ్‌కుమార్, కె ధనలక్ష్మి, ఆర్‌వి నరసింహారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకట్ మాట్లాడుతూ కేంద్రం ప్రజలను వదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందన్నారు. ఉత్పత్తి శక్తులుగా ఉన్న కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులను పట్టించుకోవడం లేదన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం మెడలు వంచనిదే ప్రజలకు రక్షణ లేదని అన్నారు. దీనికోసం ఏప్రిల్ 5న సుమారు ఐదు లక్షల మందితో చలో పార్లమెంటు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం తరువాత ఇంత పెద్దఎత్తున జరగుతున్న ఉద్యమం మరొకటి లేదన్నారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేసే హింసాత్మక విధానాలను రెచ్చగొడుతూ ప్రజల సంపదను కొద్దిమందికే కట్టబెడుతున్నాయని విమర్శించారు. కార్పొరేటీకరణను, మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ డబుల్ ఇంజన్ గ్రోత్ అని ప్రచారం చేసుకుంటున్నారని, దానికి వ్యతిరేకంగా రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక రంగాలతో 'ట్రిబుల్ ఇంజన్ గ్రోత్'తో ప్రభుత్వంపై తిరగబడాలని తెలిపారు.సాయిబాబు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత మద్దతు ధర చట్టం చేయలేదని, రుణభారం తగ్గించే చర్యలు తీసుకోలేదని అన్నారు. ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. చలో పార్లమెంటుపై ప్రచారాన్ని అన్ని తరగతుల ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నయా ఉదారవాద విధానాలు అవలంభిస్తూ ప్రజలపై విపరీతమైన ఆర్థికదాడికి దిగుతున్నారని మండి పడ్డారు. వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చలో పార్లమెంటు సన్నాహకంగా రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రలు ప్రచారయాత్రలు నిర్వహించాలన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో బిజెపి ఫాసిస్టు ఎత్తుగడలను అమలు చేస్తోందని విమర్శించారు.

బిసిలంతా జగన్ వెంటే : మంత్రి చెల్లుబోయిన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఎన్ని కుట్రలు చేసినా బిసిలంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెంటే వుంటారని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ తెలిపారు. మంగళవారం నాడు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సంక్షేమ పథకాలపై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. జగన్ ప్రభుత్వం అన్ని విధాలుగా బిసిలకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. బిసిలను టిడిపి కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలకు పరిమితం చేస్తే జగన్ ప్రభుత్వం 56 బిసి కార్పోరేషన్లు ఏర్పాటు చేసి ఆత్మగౌరవాన్ని పెంచిందన్నారు. 'నవరత్నాలు' దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, 'నవరత్నాల' వైస్ చైర్మన్ నారాయణమూర్తి, బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి జి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాస్తారోకో చేస్తున్న రైతులకు సర్దిచెబుతున్న పోలీసులు

రోడ్డెక్కిన రైతులు

ధాన్యం లోడు ట్రాక్టర్లతో రాస్తారోకో

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు

కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం అంగలూరు వద్ద మంగళవారం ధాన్యం రైతులు రోడ్డెక్కారు. కొనుగోలు సమయంలో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ధాన్యం ట్రాక్టర్లతో సహా రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. శాంపిల్స్ పరిశీలనలో ఆర్‌బికె సిబ్బంది ఒకరకంగా, మిల్లర్లు ఒకరకంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఈడే శ్రీను, ఈడే రవికుమార్ మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసే తరుణంలో శాంపిల్స్ పరిశీలించి 25 శాతం తేమ ఉన్నట్లు నిర్ధారించి మిల్లర్ల వద్దకు పంపారని, మిల్లర్లు దానిని 27 శాతంగా నిర్ధారిస్తున్నారని తెలిపారు. తమ ధాన్యానికి ప్రభుత్వం కేటాయించిన ధరను అందించాలని, ఆర్‌బికెలు శాంపిల్స్‌లో నిర్ధారించిన శాతాన్నే మిల్లర్లూ నిర్ధారించాలని కోరారు. దీనిపై గుడ్లవల్లేరు తాహశీల్దారు ఎమ్‌డి రహమాన్ సుల్తానాను వివరణ కోరగా, శాంపిల్స్‌లో ఎలాంటి మార్పులూ లేవన్నారు. ఆర్‌బికెలు నిర్వహించిన శాంపిల్‌నే నిర్ధారణ చేస్తామని తెలిపారు. సేకరించే ధాన్యాన్ని పెడన మండలం నడుపూరు గ్రామానికి తరలించాలని రైతులకు సూచించగా, వారు అందుకు నిరాకరించి పామర్రు గ్రామానికి పంపుతామని అంటున్నారని తెలిపారు. అంగలూరు గ్రామానికి చెందిన రైతులు రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్లు పెట్టి రాస్తారోకో చేయడంతో గుడివాడ - మచిలీపట్నం రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో గుడ్లవలేరు ఎస్‌ఐ ఏసేబు తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అనుమతి లేకుండా రాస్తారోకో చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం నేరమని వారిని హెచ్చరించి అక్కడ నుంచి పంపివేశారు.

మెనూలో మార్పులు సరికాదు

- ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్
- మిడ్డేమీల్స్ డైరెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మధ్యాహ్న భోజన పథకం మోనూలో మార్పులకు పిల్లలు అలవాటు పడలేకపోతున్నారని, భోజనం తినలేక ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై పునరాలోచన చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ కోరింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి, కృష్ణా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మురళి, సమ్మక్క, లలిత తదితరులు మంగళవారం మిడ్డే మీల్స్ డైరెక్టర్ నిధి మీనాకు వినతిపత్రం సమర్పించారు. ఈ నెల11న గోరుముద్దలో మార్పులు తీసుకొచ్చారని, దీనివల్ల పిల్లలు తిండి తినలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. హాట్ పొంగలిని పిల్లలు తినడం లేదని వివరించారు. అనంతరం పప్పు ఆకుకూరగా మార్చారని తెలిపారు. సాంబార్‌బాత్, ఆకుకూర అన్నం ఇలా మార్చడంపై పునరాలోచన చేయాలని కోరారు. నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశానికి అంటుతున్నాయని, స్కూళ్ల విలీనం పేరుతో కార్మికులను ఇంటింటికి పంపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హైస్కూళ్లలో పనిభారం పెరిగిందని, 8, 10 తరగతులకు వంట చేస్తున్న వారికి కనీసం వేతనం కూడా ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పిల్లలు తినే మెనూ అమలు చేయాలని కోరారు. మెనూ ఛార్జీ రూ.20 పెంచాలని, ప్రమాద బీమా సదుపాయం కల్పించాలని, వేతనాలూ పెంచాలని కోరారు. అక్షయపాత్రకు ఇచ్చిన మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దుచేసి వర్కర్లకే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్యాస్, నిత్యావసరాలు ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. దీనికి స్పందించిన డైరెక్టర్ త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

రంగారావు, ముదిగంటికి విశిష్ట పురస్కారం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా సాహిత్యం,లలితకళలు, సాంస్కృతిక రంగంలో ఇచ్చే పురస్కారాలు డాక్టర్ ముదిగంటి సుజాతారెడ్డి, విఎకె రంగారావుకు ఇవ్వనున్నారు. ఈ మేరకు యూనివర్శిటీ మంగళవారం ప్రకటన విడుదల చేసింది. 2019 సంవత్సరం అవార్డును ముదిగంటి సుజాతారెడ్డి, 2020 అవార్డును రంగారావుకు ఇవ్వనున్నట్లు ప్రకటించింది.

విభజన హామీల అమలుకు పాదయాత్ర

- పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు డిసెంబర్‌లో అనంతపురం నుండి శ్రీకాకుళం వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ తెలిపారు. గుంటూరులోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏడు జిల్లా, నగరాల అధ్యక్షుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థను ఎప్పుడు ఏ కార్పొరేట్ కంపెనీకి కట్టబెడతారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలో అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేసి ప్రత్యర్థి పార్టీలపై ఇడి, సిబిఐలను ఉసిగొల్పుతోందని విమర్శించారు. బిజెపిలో ఉన్న అవినీతి పరులకు మాత్రం కొమ్ముకాస్తోందన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలకులు బిజెపికి అంటకాగుతూ ప్రజా వ్యతిరేకపాలన అందిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు, దుగ్గరాజపట్నం పోర్టు తదితర హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. విభజన హామీల కోసం తమ పార్టీ పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తిగా పాదయాత్ర చేస్తున్నట్టు వివరించారు. సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి, జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు ఉస్మాన్ పాల్గొన్నారు.

జీవాలకు డివార్మింగ్, వ్యాక్సిన్లు వేయాలి

ఎపి గొర్రెల మేకల పెంపకందారుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గొర్రెలు, మేకలకు ఏడాదికి నాలుగుసార్లు నాణ్యమైన డివార్మింగ్ మందులు, రెండు పర్యాయాలు వాక్సిన్లు వేయాలని ఎపి గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం నాడు విజయవాడలోని పశుసంవర్ధక శాఖ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ అమరేంద్ర కుమార్‌ను కలసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్, ప్రధానకార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, ఉపాధ్యక్షులు పివి అంజనేయులు, సహాయకార్యదర్శి తోట తిరుపతిరావు వినతి పత్రం అందజేశారు. జీవాలకు సకాలంలో మందులు అందించక పోవడం, ఆ మందుల్లో కూడా నాణ్యత లేకపోవడంతో దాదాపు 10 వేల జీవాలు చనిపోయాయని తెలిపారు. గ్రామ సచివాలయాల్లో వెటర్నరి అసిస్టెంట్‌లను నియమించినా.. జీవాలుకు అవసరమైన మందులు అందుబాటులో లేవన్నారు. తక్షణం మందులు సరఫరా చేసి ఆదుకోవాలని కోరారు. ఖాళీగా ఉన్న పశువైద్య పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అధిక వర్షాలతో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పెంపకందార్లకు 50 శాతం సబ్సిడీతో రూ.5 లక్షల దాకా రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవాలకు మేత స్థలం నిమిత్తం 559, 1016 జీవోలను పటిష్టంగా అమల్జేయాలని కోరారు. అటవీప్రాంతంలో గొర్రెలను మేతకు అనుమంతిచాలని కోరారు. ఉపాధి హామీ నిధులతో గొర్రెలకు షెడ్లు ఏర్పాటు చేసి మేత, నీరు సౌకర్యం కల్పించి వలసలను నివారించాలని కోరారు.

కార్మికుల ఆకలి కేకలు వినబడటం లేదా?

- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

నాలుగు నెలలు గడుస్తున్నా పారిశుధ్య కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించకపోవడం దారుణమని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని పారిశుధ్య కార్మికుల ఆకలి కేకలు ముఖ్యమంత్రికి వినపడటం లేదా? అని ప్రశ్నించారు. తుళ్లూరులోని సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం నాల్గోవ రోజుకు చేరుకున్నాయి. నాల్గోవ రోజు దీక్షను ఉమామహేశ్వరరావు ప్రారంభించి, మాట్లాడారు. కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోతే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జీతాల చెల్లింపుతో పాటు వారికి పని భద్రత కల్పించాలని, ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై స్పందించకుంటే వారికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ వర్కర్స్‌తో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి జ్యోతిబసు, సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు, భారతీయ కార్మిక మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల చంద్రశేఖరరావు దీక్షలకు మద్దతు తెలిపారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
పెదపరిమి బ్రాంచ్
తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా

బంగారు నగల వేలం ప్రకటన

దిగువ పేర్కొనబడిన ఖాతాదారుకు నోటీసులు పంపినప్పటికీ ఖాతరు చేయని కారణంగా బకాయి వసూలు నిమిత్తం బ్యాంక్ నిబంధనలు ప్రకారం **ది.30-11-2022, బుధవారం, సా॥ 04.00 గం॥లకు** ఖాతాదారు ఋణం పొందిన **బ్యాంక్ శాఖ ఆవరణములో వేలం వేసి మా బాకీని** చెల్లించు కొందుమని ఈప్రకటన ద్వారా తెలియ పరచడమైనది. వేలంలో పాల్గొనదలచిన వారు **తేది.30-11-2022, సాయంత్రం గం.04-00 లలోపు ధరావత్తు** చెల్లించవలెను.

ఖాతా నెం.	లోన్ తేది	ఖాతాదారుని పేరు	తేది.03-11-2022 నాటికి బకాయి	స్థూల బరువు గ్రా॥
58980500002473	17-04-2020	వి. ప్రేమ్ కుమార్	32,927/-	12.0

షరతులు & నిబంధనలు : 1) హెచ్చుపాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొంద వలెను. 2) ఏవిధమైన కారణం చూపకనే షరతులు మార్చుకొనుటకు గాని, వాయిదా వేయుటకు గాని, వేలం ఆపుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంక్ వారికి పూర్తి అధికారంకలదు. 3) అడ్రస్సు నిర్ధారించు ఆధార్ కార్డుకాపీని గాని, పాన్‌కార్డు కాపీని గాని జతపరచవలెను. 4) ఈ ఖాతాదారు మరణించిన యెడలవారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియపరిచినట్లుగా భావించవలెను. 5) అప్పు నోటీసులు అందని వారు & తిరస్కరించిన వారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి వేలం తేదిలోగా సొమ్ము చెల్లించవలెను. 6) ఈ ప్రకటన ఖర్చు ఇందులో కనబరచిన వారే భరించవలెను.

తేది : 22-11-2022 సం/-అధీకృత అధికారి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మంగళగిరి మెయిన్ బ్రాంచ్-01011, గుంటూరు జిల్లా

కారు వేలం ప్రకటన

ఈ దిగువ ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యము పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలు సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని వాహనము లోన్ తాలూకు బకాయి సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై **యధాతధ స్థితి** లో వేలము ద్వారా అమ్ముటకు నిర్ణయించినారు.

ఋణగ్రహీత వివరములు	రిజర్వు ధర రూ. / ధరావతు రూ.	కారు వివరములు
శ్రీ పోలిశెట్టి గోపీనాథ్, తండ్రి : వీరాంజనేయులు, డి.నెం.5-182/ఏ/10, ద్వారక నగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా ఖాతా నెం.38143517989	రిజర్వు ధర రూ. 5,00,000/- ధరావతు రూ. 50,000/-	Reg. : AP07EF 7388 Model : Free Style 1.5 Diesel Titanium Ford - 2018

E.M.D నగదును NEFT/RTGS/DD ద్వారా ఖాతా నెం.37608380171, ఐఎఫ్ఎస్‌సి కోడ్ : SBIN0001011, ఖాతా పేరు : Parking account, SBI, MANGALAGIRI MAIN BRANCH కు చెల్లించవలెను.

వేలం తేది : 30-11-2022, సమయం మ॥ 12.00 గం.లకు
బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది & సమయం : 29-11-2022 సా॥ 04.00 గం.ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ. 1,000/-లతో గుణింపు అన్‌లైన్‌లో హెచ్చించవలెను.
నియమ నిబంధనలు : 1) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర 15 రోజులలో చెల్లించవలెను. చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 3) వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 4) **27.11.2022 తేదిన ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 12 గం॥ల వరకు** వాహనము తనిఖీ చేసుకోగలరు. వాహన తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబర్లు. **63030 31167, 96030 61724/93475 44565.** 5) ఇతర వివరములు కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మంగళగిరి మెయిన్ బ్రాంచ్, గుంటూరు జిల్లా, ఫోన్ నెం.9849643709** నందు మరియు ఇ-వేలం కొరకు **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ధరణికృష్ణ మొబైల్ నెం.9948182222** నందు సంప్రదించవచ్చును.

తేది : 22.11.2022
ప్రదేశం: మంగళగిరి
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మంగళగిరి మెయిన్ బ్రాంచ్

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీమతి తాడిశెట్టి అమల యొక్క క్రెడిటార్‌లకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా **నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి** వారు ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద దివాలా తీర్మాన ప్రక్రియ విషయంలో M/s.**ఎతినిక్ టుబాకో ఇండియా లిమిటెడ్** యొక్క వ్యక్తిగత హామీ పొడిగించుట కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే** దాఖలు చేయబడిన ఐబిసి లోని సెక్షన్ 95 క్రింద ఉత్తర్వు **CP (IB) No. 70/95/AMR/2022** ప్రకారం **గుంటూరులో నివాసం** ఉంటున్న **శ్రీమతి తాడిశెట్టి అమల** పై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు **16.11.2022** తేదీన ఉత్తర్వు జారీచేయడమైనది.

శ్రీమతి తాడిశెట్టి అమల యొక్క క్రెడిటార్లను **14-12-2022**న లేదా ఆలోగా తగిన రుజువుతో వారి క్లైములను దాఖలు చేయవలసిందిగా తీర్మాన నిపుణులు కోరుచున్నారు. **చిరునామా: ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్ హైదరాబాద్-500033, తెలంగాణ.**

క్రెడిటార్‌లు స్వయంగా లేదా రిజిష్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా వారి క్లైములను దాఖలు చేయవచ్చును.

వ.నెం.	వ్యక్తిగత హామీదారు వివరములు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	తాడిశెట్టి అమల
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	బి-001, యన్‌సిసి అర్బన్, బ్లాక్-ఎ, గ్రౌండ్‌ఫ్లోర్, ఉమా మహేశ్వరి కాలనీ, ఆంధ్రాబ్యాంక్ దగ్గర, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006.
3.	దివాలా ప్రారంభ తేది	16-11-2022
4.	దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపుకు అంచనా తేది	15-05-2023
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	14-12-2022
	తీర్మాన నిపుణుల వివరములు:	
6.	తీర్మాన నిపుణులుగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి Reg. No: IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాణ నిపుణుని యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం-ఎ807, మహింద్రా ఆశ్విత, హఫీజ్‌పేట రోడ్డు, కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500085. E-Mail: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్ హైదరాబాద్-500033. తెలంగాణ. E-Mail: pg.ethnictobacco@gmail.com

గమనిక: తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలు చేసిన యెడల, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లేదా ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమానా విధించబడును.

తేది : 23-11-2022
ప్రదేశం : హైదరాబాద్
కూరపాటి శింగరయ్య చౌదరి, తీర్మాన నిపుణులు
Reg. No: IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ తాడిశెట్టి నరసింహారావు యొక్క క్రెడిటార్‌లకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా **నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి** వారు ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద దివాలా తీర్మాన ప్రక్రియ విషయంలో M/s.**ఎతినిక్ టుబాకో ఇండియా లిమిటెడ్** యొక్క వ్యక్తిగత హామీ పొడిగించుట కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే** దాఖలు చేయబడిన ఐబిసి లోని సెక్షన్ 95 క్రింద ఉత్తర్వు **CP (IB) No. 68/95/AMR/2022** ప్రకారం **గుంటూరులో నివాసం** ఉంటున్న **శ్రీ తాడిశెట్టి నరసింహారావు** పై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు **16.11.2022** తేదీన ఉత్తర్వు జారీచేయడమైనది.

శ్రీ తాడిశెట్టి నరసింహారావు యొక్క క్రెడిటార్లను **14-12-2022**న లేదా ఆలోగా తగిన రుజువుతో వారి క్లైములను దాఖలు చేయవలసిందిగా తీర్మాన నిపుణులు కోరుచున్నారు. **చిరునామా: ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్ హైదరాబాద్-500033, తెలంగాణ.**

క్రెడిటార్‌లు స్వయంగా లేదా రిజిష్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా వారి క్లైములను దాఖలు చేయవచ్చును.

వ.నెం.	వ్యక్తిగత హామీదారు వివరములు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	తాడిశెట్టి నరసింహారావు
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	R/o.7-7-51, 7వ లైను, కాకుమానువారితోట, గుంటూరు-500034.
3.	దివాలా ప్రారంభ తేది	16-11-2022
4.	దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపుకు అంచనా తేది	15-05-2023
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	14-12-2022
	తీర్మాన నిపుణుల వివరములు:	
6.	తీర్మాన నిపుణులుగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి Reg. No: IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాణ నిపుణుని యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం-ఎ807, మహింద్రా ఆశ్విత, హఫీజ్‌పేట రోడ్డు, కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500085. E-Mail: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్ హైదరాబాద్-500033. తెలంగాణ. E-Mail: pg.ethnictobacco@gmail.com

గమనిక: తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలు చేసిన యెడల, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లేదా ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమానా విధించబడును.

తేది : 23-11-2022
ప్రదేశం : హైదరాబాద్
కూరపాటి శింగరయ్య చౌదరి, తీర్మాన నిపుణులు
Reg. No: IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728

పాడేరు ఐటిడిఎ గేటు వద్ద బైఠాయించిన కాఫీ రైతులు

కాఫీ రైతుల ధర్నా

ప్రజాశక్తి - పాడేరు

ప్రోత్సాహక బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గిరిజన రైతులు కాఫీ రైతులు ఏపి గిరిజన కాఫీ రైతు సంఘం ఆధ్వర్యాన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఎ వద్ద మంగళవారం ధర్నా చేశారు. తొలుత పట్టణంలో కాఫీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటిడిఎ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. పాడేరు ఏజెన్సీలో కాఫీ సాగు చేస్తున్న తమకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు 2018 నుంచి చెల్లించకపోవడం దారుణమన్నారు. కాఫీకి మద్దతు ధర కల్పించాలని నినాదాలు చేశారు. ధర్నాను ఉద్దేశించి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ కాఫీ సాగు ప్రోత్సాహంలో గిరిజన రైతులకు అన్యాయం జరుగుతోందని, దీంతో రైతుల్లో నిరాశ నెలకొందని తెలిపారు. కాఫీ రైతుల కష్టాన్ని దోపిడీ చేయొద్దన్నారు. కాఫీ ప్రోత్సాహక బకాయిలపై అధికారులు లెక్కలు తేల్చాలని డిమాండ్ చేశారు. గిరిజన కాఫీ రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు, ఎపి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలికి లక్కు మాట్లాడుతూ.. కాఫీ రైతుల కోసం ఏటా మంజూరవుతున్న ప్రోత్సాహక నిధులు పక్కదారి పడుతున్నాయని, రైతులకు ఇవ్వకుండా కొంతమంది ఐటిడిఎ అధికారులు స్వాహా చేస్తున్నారని విమర్శించారు. కాఫీకి గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు, ఐటిడిఎ విఫలమయ్యాయన్నారు. వ్యాపారులతో కుమ్మక్కై గిరిజన కాఫీ రైతుల పొట్టగొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, సుంకరమెట్ట సర్పంచ్ గమ్మెలి చినబాబు మాట్లాడుతూ ప్రతి మండలంలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐటిడిఎ ఎపిఒ వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు.

నిలిచిన ఎగువ సగిలేరు పనులు

- రూ.95 లక్షలు చెల్లింపుల నిలిపివేత
- నాలుగేళ్లుగా సా..గుతున్న వైనం
- 12 వేల ఎకరాలకు సాగునీరు ప్రశ్నార్థకం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప జిల్లాలోని తెలుగు గంగ ప్రాజెక్టు అంతర్భాగమైన ఎగువ సగిలేరు ప్రాజెక్టు గేట్లు, ఆనకట్ట మరమ్మతు పనులు నిధుల లేమితో నిలిచిపోయాయి. దీంతో 12 వేల ఎకరాల ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారనుంది. 0.5 టిఎంసిల నిల్వ సామర్థ్యం కలిగిన ఎగువ సగిలేరు ఆనకట్ట 2018 నవంబర్‌లో సంభవించిన వరద తాకిడికి కుంగడంతోపాటు గేటు కొట్టుకుపోయింది. అప్పట్లో జిల్లా నీటి పారుదల శాఖ రూ.4.53 కోట్ల అంచనా వ్యయంతో మరమ్మతు పనులకు ప్రతిపాదనలు అందజేసింది. రాష్ట్ర ప్రభుత్వం సివిల్ పనుల్ని మినహాయించి 2021 జులై రూ.3.83 కోట్లు కేటాయించింది. జిల్లా ఇంజినీరింగ్ యంత్రాంగం నాలుగు దఫాలుగా టెండర్లకు పిలిచింది. చివరి దఫాలో మహారాష్ట్రలోని నాగపూర్‌కు చెందిన సావల్య కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టు సంస్థ టెండరు దక్కించుకుంది. 2021 జులై నుంచి ఆ సంస్థ ప్రాజెక్టు మరమ్మతు పనులను చేపట్టింది. 2023 మార్చి నాటికి పనుల్ని పూర్తి చేయాల్సి ఉంది. 2022 నవంబర్ నాటికి రూ.1.50 కోట్ల మేర పనులు చేపట్టింది. దీనికిగాను ప్రభుత్వం రూ.60 లక్షలు మాత్రమే చెల్లించింది. మిగిలిన పనులకు సంబంధించి రూ. 95 లక్షల పార్ట్ బిల్లు చెల్లింపులు చేయాలని కోరింది. ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులు పార్ట్ బిల్లు చెల్లింపులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. పలు దఫాలుగా చేసిన ప్రయత్నాలకు ఫలితం లేదు. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి మరమ్మతు పనుల్ని నిలిపేసింది. వర్షాల సమయంలో ఎల్ఎస్‌పికి వచ్చిన వరద నీరు వచ్చింది వచ్చినట్లే సోమశిల ప్రాజెక్ట్‌కి వెళ్లిపోతాయి. ఫలితంగా బద్వేల్ నియోజకవర్గంలో బి కోడూరు, కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల మండలాలకు చెందిన 36 చెరువులు ఎండిపోయే పరిస్థితి నెలకొంటుంది. 1.50 లక్షల మంది ప్రజానీకానికి తాగునీరు, 12,869 వేల ఎకరాల ఆయకట్టు ప్రశ్నార్థకం మారనుంది. ఇప్పటికే ఎల్ఎస్‌పి ఎగువ భాగంలోని బ్రహ్మసాగర్ రిజర్వాయర్ 17 టిఎంసిల నీటి నిల్వతో పూర్తి స్థాయిలో జలకళను సంతరించుకుంది. దక్షిణకోస్తాలోనూ, రాయలసీమ కడప జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఎగువ సగిలేరు గేట్ల మరమ్మతు పూర్తికాకపోవడంతో కురిసిన వర్షాల కారణంగా పెద్దఎత్తున వరద నీరు ఎగువ సగిలేరు చేరుకుంటుంది. మరమ్మతు పనులు పూర్తి కాకపోవడంతో తాత్కాలిక గేటు నుంచి లీకేజ్ అయ్యి నీరు వృథా అవుతోంది. ప్రభుత్వం సత్వరమే స్పందించి ఎల్ఎస్‌పి మరమ్మతులను చేపట్టకపోతే తీవ్ర నష్టం కలగనుంది. ప్రాజెక్టు ఏర్పాటు లక్ష్యం నీరు గారిపోయే అవకాశం ఉండడంలో సందేహం లేదు.

నిలిచిన ఎగువ సగిలేరు గేట్ల మరమ్మతు పనులు

పనులు నిలుపుదల వాస్తవమే

ఎగువ సగిలేరు గేట్ల మరమ్మతు పనులు నిలిచిన మాట వాస్తవమే. పార్ట్ బిల్లు చెల్లింపులకు అప్‌లోడ్ చేశాం. త్వరలో బిల్లు చెల్లింపులను చేసి పనులు కొనసాగేలా చూస్తాం.

- డి వెంకటరామయ్య, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, కడప.

దీక్షలను ప్రారంభిస్తున్న విఆర్.పురం ఎంపిపి లక్ష్మి

న్యాయం కోసం పోలవరం నిర్వాసితుల దీక్షలు

ప్రజాశక్తి - చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల నిర్వాసితులుగా మారిన తమకు న్యాయం చేయాలంటూ అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్.పురం మండలంలోని రామవరం, రామవరప్పాడు గ్రామాల ప్రజలు చింతూరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట మంగళవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. విఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, చింతూరు, విఆర్.పురం మండలాల కార్యదర్శులు సోయం చిన్నబాబు, సీసం సురేష్ నిర్వాసితులకు పూలదండలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రభావంతో ఈ ఏడాది ముంపు మండలాల్లో వేలాది మంది నిర్వాసితులుగా మారారని తెలిపారు. ముంపునకు గురైన ప్రతి ఇంటికీ రూ.పది వేలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ ఆ ఊసెత్తడం లేదన్నారు. రామవరం, రామవరప్పాడు గ్రామాల్లో 270 కుటుంబాలు ముంపునకు గురవ్వగా 166 కుటుంబాలకు మాత్రమే సర్వే నిర్వహించారని, మిగిలిన కుటుంబాలను నిర్వాసితుల జాబితాలో ప్రకటించకపోవడం దుర్మార్గమన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ఆర్ అండ్ ఆర్ సర్వేలో విలీన మండలాల్లోని వందలాది కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికీ పునరావాసం, పరిహారం దక్కేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రిలే దీక్షలకు గిరిజన సంఘం, సిఐటియు, ప్రజానాట్యమండలి, రైతు సంఘం నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, ప్రజా సంఘాల నాయకులు వి.రమేష్, కుంజా నాగిరెడ్డి, పంపు సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం చంద్రబాబు కుట్రలు : మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక అడ్డదారుల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కుట్రలకు పాల్పడుతున్నాడని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ విమర్శించారు. మంగళవారం నాడు తాడేపల్లిలోని వైసిపి కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నరసాపురంలో జగన్ మాట్లాడిన మాటలపై 'టిడిపి సైకోలు' ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. 'టిడిపి బూతులు పార్టీ, జనసేన రౌడీ పార్టీ' అనేది రాష్ట్రంలో ఎవరిని అడిగినా చెబుతారని వ్యాఖ్యానించారు. టిడిపి చేపట్టిన 'బాదుడే బాదుడు' కార్యక్రమానికి స్పందన లేదన్నారు. దీంతో మళ్లీ కొత్త డ్రామాతో వస్తున్నారని విమర్శించారు.

జాతీయ క్రీడల్లో రాణించిన రాష్ట్ర పోలీసులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జాతీయస్థాయి క్రీడాపోటీల్లో రాష్ట్రానికి చెందిన పోలీసులు అత్యుత్తమంగా రాణించి పలు పతకాలను సాధించారు. పతాకాలు సాధించిన రాష్ట్ర పోలీసు అధికారులను డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి నగదు పారితోషికాలు అందజేసి అభినందించారు. రాష్ట్ర పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఐజి ఎల్‌కెవి రంగారావు, క్రీడల అధికారి కెవి ప్రేమ్‌జిత్ పాల్గొన్నారు. ఈ నెల 15 నుండి 18 వరకు ఢిల్లీలో జరిగిన లాన్ టెన్నిస్, కుస్తీ పోటీలలో రాష్ట్ర పోలీస్‌లు పతకాలను కైవసం చేసుకున్నారు. ఢిల్లీలోని ఆర్కే కన్నా స్టేడియంలో సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 23వ ఆలిండియా లాన్‌టెన్నీస్ పోటీల్లో రాష్ట్రం నుండి డిఎస్‌పి ఎన్‌టివి రాంకుమార్ సింగిల్స్‌లో బంగారు పతకాన్ని, డబుల్స్‌లో అడిషనల్ ఎస్‌పిలు సత్యనారాయణ, కోటేశ్వరరావు వెండి పతకాన్ని సాధించారు. అలాగే ఈ నెల 14 నుండి 20 వరకు మహారాష్ట్రలోని పూణేలో జరిగిన 71వ జాతీయ కుస్తీపోటీల్లో అనకాపల్లికి చెందిన కానిస్టేబుల్ బి నూకరాజు రజత పతాకాన్ని కైవసం చేసుకున్నారు.

డిమాండ్లు పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం

- చలో ఢిల్లీ
- రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ సర్పంచ్‌ల డిమాండ్లను ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకువెళతామని, అప్పటికీ డిమాండ్లు పరిష్కారం కాకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌ల పోరాటాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రభుత్వాన్ని హెచ్చరించింది. విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం నాయకులు చిలకలపూడి పాపారావు అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. డిసెంబరు రెండో వారంలో విజయవాడలో రాష్ట్ర సర్పంచ్‌ల ఆత్మీయ సమావేశం నిర్వహించాలని, అదే సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫైనాన్స్ నిధులను నేరుగా సర్పంచ్‌ల అకౌంట్లలో వేయాలని కోరుతూ జనవరిలో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించాలని సమావేశం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ గౌరవ వేతనాన్ని రూ.3 వేల నుంచి రూ.15 వేలకు పెంచాలని, గ్రామ పంచాయతీల్లో గ్రీన్ అంబాసిడర్ జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలోనే గ్రామ సచివాలయాల కార్యకలాపాలు నిర్వహించాలని, గ్రామ వాలంటీర్లు, సిబ్బంది కూడా సర్పంచ్‌ల ఆధీనంలో ఉండాలని, 15వ ఆర్థిక సంఘం నిధులు పిఎంఎఫ్‌ఎస్ లింకేజ్ ఉన్న కొత్త బ్యాంక్ ఖాతాల్లోనే డైరెక్ట్‌గా ప్రతి పంచాయతీ కొత్త ఖాతాల్లో వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో మాదిరే విద్యుత్తు బిల్లులను ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం నాయకులు శివచంద్రారెడ్డి, టి.కృష్ణమోహన్, జాస్తి వీరాంజనేయులు, ముప్పాళ్ల మనోహర్, కె.నరేంద్ర, డి.రాముడు, వరి శ్రీదేవి, అల్లాభక్షు, తాడికొండ నరసింహారావు, కల్లూరి శ్రీనివాసరావు, రామయ్య, శివారెడ్డి, రాము తో పాటు 15 జిల్లాల నుంచి గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

'లేపాక్షి' అభివృద్ధికి చేయూత

- పర్యాటక శాఖ మంత్రి రోజా

ప్రజాశక్తి-లేపాక్షి

లేపాక్షి ఆలయం వద్ద టూరిజం అధికారులతో మంత్రి రోజా

శ్రీ సత్యసాయి జిల్లాలోని లేపాక్షి ఆలయానికి యునెస్కో శాశ్వత గుర్తింపును తెచ్చేందుకు కృషి చేస్తానని పర్యాటక శాఖ రాష్ట్ర మంత్రి రోజా అన్నారు. లేపాక్షి దుర్గా పాపన్నేశ్వర వీరభద్ర ఆలయం, ఏకశిలా నంది విగ్రహాలను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి ఏకశిలా నంది ఆలయ విశిష్టతను ఆలయ గైడ్ వీరిప్పన్న వివరించారు. అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడారు. లేపాక్షి ఆలయం, ఇక్కడి కట్టడాలు దేశానికే గర్వకారణమన్నారు. ప్రతి కట్టడం గత చరిత్రకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ఏకశిల నంది దేశంలోనే ఒక ప్రత్యేకమైన శిల్పమని తెలిపారు. లేపాక్షిని పర్యాటకంగా, అధ్యాత్మికంగా మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. అభివృద్ధిలో భాగంగా టిటిడి సహకారంతో కల్యాణ మంటపం నిర్మించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, టూరిజం అధికారులు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అమోఘమైన ప్రగతి

- ప్రత్యేకత చాటుకుంటున్న దేశ విద్యార్థులు
- ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సత్యసాయి యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్

భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అమోఘమైన ప్రగతి సాధించిందని ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా సాయి కుల్వంత్‌హాల్‌లో పుట్టపర్తి సత్యసాయి యూనివర్సిటీ 41వ స్నాతకోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.

సత్యసాయి విద్యార్థులు మార్చ్ ఫాస్ట్‌తో సభా వేదిక చేరుకున్నారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి సోమనాథ్ మాట్లాడారు. అంతరిక్ష రంగంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ భారత్ ప్రగతి సాదిస్తోందన్నారు. దేశీయంగా రాకెట్లు, సాటిలైట్లు తయారీ చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఇందులో దేశ యువత ప్రత్యేకతను చాటుకుంటూ ముందుకు సాగుతోందన్నారు. సత్యసాయి విలువలు సామాజిక బాధ్యతతో కూడుకున్నవిగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి సమాజ హితమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 22 మంది విద్యార్థులకు బంగారు పథకాలు, 17 మందికి పిహెచ్‌డి పట్టాలు, 486 మందికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గీతారెడ్డి, పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె రత్నాకర్, ట్రస్టు సభ్యులు నాగానంద, డాక్టర్ మోహన్, యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం పరిధిలోకి భూ సేవలు

- సింగిల్ డెస్క్ సిస్టమ్ ఏర్పాటు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ సచివాలయాల్లో ఇంటిగ్రేటెడ్ సర్వే, రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ సేవలనే అందించే అన్ని రకాల భూములకు సంబందించిన సేవలను ప్రభుత్వం సింగిల్ డెస్క్ సిస్టిమ్(గ్రామసచివాలయం) పరిధిలోకి తీసుకొచ్చింది. దశల వారీగా రాష్ట్రంలోని భూముల రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో అవసరమైన ప్రక్రియను పూర్తి చేసి ఆయా గ్రామ సచివాలయాల్లో స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. భూ సమాచారాన్ని ఎవరైనా ఎప్పుడైనా పొందే అవకాశం ఉందని ప్రభుత్వం పేర్కొంటోంది. భూ రికార్డులను ప్రక్షాళన చేసి ప్రతి భూకమతానికి విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించడం ద్వారా భూ వివాదాలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ఇకపై సమస్యలు ఎదురుకావని ప్రభుత్వం భావిస్తోంది. డ్రోన్లు తదితర అత్యాధునిక వ్యవస్థలతో భూముల రీ సర్వే చేపట్టారు. 5 సెంటిమీటర్లు లేదా అంతకంటే తక్కువ ఖచ్చితత్వంతో జియో రిఫరెన్స్ కో ఆర్డినేట్ల ఆధారంగా భూ రక్ష సర్వే రాళ్లను నాటడం ద్వారా భూమికి భౌతిక భద్రత కల్పించడం సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది.

ఇక ఫేస్ అథెంటికేషన్ ఇ-కెవైసి

- ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ వెల్లడి

న్యూఢిల్లీ : ఫేస్ అథెంటికేషన్ (ముఖ గుర్తింపు) ఆధారిత ఇ-కెవైసిని ప్రారంభించినట్లు ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఓ ప్రకటనలో తెలిపింది. దేశ వ్యాప్తంగా 5లక్షలకు పైగా తమ శాఖలు, పాయింట్ల వద్ద ఈ సదుపాయం లభ్యమవుతుందని పేర్కొంది. దీంతో సులభంగా సేవింగ్స్ బ్యాంక్ ఖాతా తెరుచుకునే అవకాశాన్ని కల్పించినట్లు వెల్లడించింది. దీంతో తమ బిజినెస్ కరస్పాండెంట్స్‌కు ఇప్పుడు కేవలం ఖాతా తెరిచేందుకు స్మార్ట్‌ఫోన్ ఉంటే సరిపోతుందని పేర్కొంది.

ఫ్లైవేర్‌తో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఒప్పందం

ముంబయి : భారత్ నుంచి విదేశీ విద్యా సంస్థల రుసుముల చెల్లింపులను డిజిటైజ్ చేయడానికి ఫ్లైవేర్‌తో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. దీంతో విద్యా సంబంధిత ఫీజుల చెలింపుల కోసం పూర్తి డిజిటల్ చెక్‌ఔట్ అనుభవాన్ని అందించనున్నట్లు పేర్కొంది. ప్రపంచమంతటా ఉన్నత విద్యా సంస్థలకు అంతర్జాతీయ విద్యా రుసుము అంతరాయం లేకుండా చెల్లించేందుకు దోహదం చేయనుందని పేర్కొంది. 2022 ఒపెన్ డోర్స్ రిపోర్ట్ ప్రకారం.. దాదాపు 2 లక్షల మంది భారత విద్యార్థులు ఒక్క అమెరికాలో చదువులు సాగిస్తున్నారు.

పేటియం విలువ లక్ష కోట్లు ఫట్

- ఇన్వెస్టర్లకు భారీ నష్టం

న్యూఢిల్లీ : ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ ఇన్వెస్టర్లకు కడగండ్లను మిగిల్చుతోంది. విజయ్ శేఖర్ శర్మ నేతృత్వంలో ఈ కంపెనీ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.1 లక్ష కోట్లు ఆవిరియ్యింది. మంగళవారం సెషన్‌లో వన్ 97 కమ్యూనికేషన్ షేర్ మరో 11 శాతం పతనమై రూ.477కు పడిపోయింది. దీంతో కంపెనీ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.30,971 కోట్లకు పరిమితమయ్యింది. దీంతో పేటియం ఇష్యూ నాటి విలువతో పోల్చితే రూ.1 లక్ష కోట్లు హరించుకుపోయింది. ఈ మొత్తం ఇన్వెస్టర్లు నష్టపోయినట్లయ్యింది. గతేడాది నవంబర్‌లో ఐపిఒకు వచ్చిన సమయంలో ఈ షేర్ విలువ రూ.2,150గా ఉంది. ఆ సమయంలో మార్కెట్ కాపిటలైజేషన్ రూ.1.38 లక్షల కోట్లుగా నమోదయ్యింది. ఏడాది కాలంలోనే షేర్ విలువ 77 శాతం పతనమయ్యింది. దీంతో మదుపర్లకు భారీ కడగండ్లను మిగిల్చినట్లయ్యింది.

మార్కెట్లకు పిఎస్‌బిల మద్దతు

వరుసగా మూడు సెషన్లలో నష్టాలు చవి చూసిన దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభపడ్డాయి. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల సూచీలు ప్రధాన మద్దతును అందించాయి. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 274 పాయింట్లు పెరిగి 61,419కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 89 పాయింట్లు రాణించి 18,249 వద్ద ముగిసింది.

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీ తాడిశెట్టి సుబ్బారావు యొక్క క్రెడిటార్‌లకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా **నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి** వారు ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద దివాలా తీర్మాన ప్రక్రియ విషయంలో M/s.**ఎతినిక్ టుబాకో ఇండియా లిమిటెడ్** యొక్క వ్యక్తిగత హామీ పొడిగించుట కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే** దాఖలు చేయబడిన ఐబిసి లోని సెక్షన్ 95 క్రింద ఉత్తర్వు **CP (IB) No. 72/95/AMR/2022** ప్రకారం **గుంటూరులో నివాసం** ఉంటున్న **శ్రీ తాడిశెట్టి సుబ్బారావు** పై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు **16.11.2022** తేదీన ఉత్తర్వు జారీచేయడమైనది.

శ్రీ తాడిశెట్టి సుబ్బారావు యొక్క క్రెడిటార్లను **14-12-2022**న లేదా ఆలోగా తగిన రుజువుతో వారి క్లైములను దాఖలు చేయవలసిందిగా తీర్మాన నిపుణులు కోరుచున్నారు. **చిరునామా: ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్ హైదరాబాద్-500033, తెలంగాణ.**

క్రెడిటార్‌లు స్వయంగా లేదా రిజిష్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా వారి క్లైములను దాఖలు చేయవచ్చును.

వ.నెం.	వ్యక్తిగత హామీదారు వివరములు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	తాడిశెట్టి సుబ్బారావు
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	డి.నెం.2-49, పొత్తూరు గ్రామము, గుంటూరు (రూరల్), గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522005.
3.	దివాలా ప్రారంభ తేది	16-11-2022
4.	దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపుకు అంచనా తేది	15-05-2023
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	14-12-2022
	తీర్మాన నిపుణుల వివరములు:	
6.	తీర్మాన నిపుణులుగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి Reg. No: IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాణ నిపుణుని యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం-ఎ807, మహీంద్రా ఆశ్విత, హాఫీజ్‌పేట రోడ్డు, కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500085. E-Mail: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్ హైదరాబాద్-500033. తెలంగాణ. E-Mail: pg.ethnictobacco@gmail.com

గమనిక: తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే క్లైముల దాఖలు చేసిన యెడల, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లేదా ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమానా విధించబడును.

తేది : 23-11-2022
ప్రదేశం : హైదరాబాద్

కూరపాటి శింగరయ్య చౌదరి, తీర్మాన నిపుణులు
Reg. No: IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2022-23 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 21/11/2022

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-12-2022 as shown below:

Br. Anakapalle: Door no 12-4-61, Lakshmi Narayana Towers, Pudimadaka Road, Beside Ramalayam, Anakapalle, Visakhapatnam - 531 001, Ph no.08924-222910 :- 13536400026306, 13536400020267,13536400020739,13536400024624,13536400022032,13536400022040,13536400020325,13536400024160,13536400024863,13536400020812.

Br. Bhimavaram : First Floor,Viyaan Plaza, D No: 1-1-11, Vamsi Krishna Nagar, Opp. Sita Towers, JP Road, Bhimavaram, West Godavari Disrict- 534202, Ph no. 08816 231000 :- 22796400025893,22796400025901,22796400025919,22796400025968,22796400025976,22796400026917,22796400027071,22796400027089,22796400028251, 22796400028657,22796400029309,22796400029317,22796400029325,22796400029564,22796400029606,22796400029671,22796400029754,22796400029788, 22796400030190,22796400030208,22796400030331,22796400030349,22796400030356,22796400030364,22796400030794,22796400031065,22796400032097, 22796400032253,22796400032378,22796400032386,22796400032410,22796400032659,22796400032865,22796400032873,22796400032949,22796400032998, 22796400033079,22796400033145,22796400033160,22796400033178,22796400033186,22796400033194,22796400033202,22796400033301,22796400033319, 22796400033327,22796400033335,22796400033368,22796400033376,22796400033384,22796400033418,22796400033426,22796400033749,22796400033756, 22796400034028,22796400034440,22796400034507,22796400035298,22796400036627,22796400033053.

Br. Gajuwaka: D.NO:10-3-3, Kailash Nagar, 60 Feet Road, Old Gajuwaka, Vishakhapattanam- 530 026, Ph no. 0891-2709828 :- 16876100088272, 16876400026931,16876400027269,16876100098735,16876400021668,16876400023789,16876400024274,16876400021510,16876400025388,16876400023094.

Br. Kakinada: Ayyappa Towers(Phase II), D.No. 5-1-76, Main Road, Kakinada, East Godavari- 533 001, Ph no. 0884-2363611 :- 16266400089909,16266400090030,16266400090006,16266400090410,16266400091673,16266400091681,16266400091913,16266400090352,16266400092341, 16266400092366,16266400092903,16266400092929,16266400088265,16266100107902.

Br. Nellore: Kaizan Heights, Gandhi Nagar (Near Sunday Market), Pogathotta, Nellore - 524 001 :- 16686400027015,16686400029391, 16686400024236,16686400028344,16686400028351,16686400025225,16686400024798,16686400026876,16686400026868,16686400026298,16686400026280.

Br. Vijayawada : Door No.29-7-50, Ground Floor, Ramakrishna Towers, Prakasam Road, Suryaraopet, Vijayawada- 520 002, Ph 0866-2436163 :- 11526400069218,11526400071867,11526400061371,11526400072568,11526400061009,11526400071859,11526400061488,11526400061579,11526400071842, 11526400072196,11526400061512,11526400061587,11526400053345,11526400071800,11526400077484,11526400078219,11526400080785,11526400079530, 11526400057346,11526400062833,11526400069119.

Br. Vijayawada Patamata: 59-14-1/2, Beside Kesineni Travels, Myneni Centre, Patamata, Vijayawada, Krishna- 520 010, Ph no. 0866-24775442 :- 14606400133300,14606400133847,14606400139620,14606400140875,14606400155329,14606400157051,14606400157481.

Br. Visakhapatanam: D. No: 12-1-16, Naga Chambers, Waltair Main Road, Vishakhapatnam- 530 002, Ph no. 0891-2744377 :- 12356400012094,12356100486713,12356100486937,12356100485566.

Br. Atmakuru: D.No. : 3-224/15, Vijetha EM High School Road, Ganapathi Nagar, Atmakur, Guntur- 522 503 :- 22506400024659.

Br. Ananthavaram: Siri Towers, Ananthavaram Village, Thullur Mandal, Guntur- 522 236, Ph no. 08645281128 :- 22786400018782,22786400016703,22786400016844.

Br. Chittoor: 20-543/2, Sri Balaji Complex, Opp. Raghava Theatre, Jailkhana Road , Mittoor, Chittoor-517 001, Ph no.0 8572-229177 :- 16736400056892.

Br. Guntur: D.No.6-14-36, 14th Lane, 1st Cross, Arundel Pet, Guntur- 522 002, Ph no. 0863-2332277 :- 16716400047406,16716400046291,16716400054048,16716400059310,16716400049428,16716400061621,16716400058130,16716400058148,16716400062082, 16716400062207,16716400060946,16716400052265,16716400056779,16716400059898,16716400042415,16716400041714,16716400043462,16716400055532, 16716400055508,16716400063015,16716400062827,16716400055763,16716400063098,16716400043066,16716100045395,16716400062264,16716400063106, 16716400044981,16716400044999,16716400061282,16716400061332,16716400058114,16716400047216,16716400047208,

Br. Kadapa: # 21/648-1, Prasad Towers, Salf Felf Street (Old Municipal Office Road), Near Ramesh Theater, Kadapa- 516 001 :- 23246400004018.

Br. Kurnool: Plot No.14, Sy. No.714/A, Nagi Reddy Revenue Colony, Beside Vijaya Hospital, Rajeshwari Nagar, Kurnool- 518 002, Ph no. 0851-274331:- 22986400004978,22986400004499,22986400005389,22986400004572,22986400004424,22986400004887,22986400002642,22986400002634.

Br. Koppuravuru: 6-90, Opp to Ananjaneya Temple, Pedekakani Mandal, Koppururavuru, Guntur- 522 508, Ph no. 08632293100 :- 22856400047089,22856400053442.

Br. Nidumukkala: 6-212,Beside Anjaneya Swamy Temple, Main Road, Nidumukkala, Tadikonda Mandal, Guntur-522 016 :- 22876400010572,22876400011125,22876400011430,22876400011612.

Br. Narukullapadu: Door No. 3-106, Gandhi Bomma Veedhi, Narukullapadu Village, Amaravati Mandal, Guntur- 522 016, Ph no. 08500228484 :- 22846400006102,22846400019030.

Br. Ongole: Sukhadhamam, D.NO. 5-35/1, Opp. Power Office, Kurnool Road, Ongole, Prakasam- 523 002, Ph No.0 8592-234776 :- 13516400022240,13516400022224,13516400022208,13516400022232.

Bangalore 21-11-2022 Vice President & Zonal Head

సంపాదకీయం

బ్యాంకులకు టోపీ

బ్యాంకులకు కార్పొరేట్లు టోపీ వేస్తున్నారని మరోసారి నిర్ధారణ అయింది. ఆర్‌టిఐ పిటిషన్‌కు సమాధానంగా ఐదేళ్లలో పది లక్షల కోట్ల రూపాయలకుపైగా రుణాలు మాఫీ చేసినట్లు సాక్షాత్తు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే ప్రకటించింది. మట్టిని దైవంగా.. పైరును ప్రాణంగా భావించి స్వేదంతో నేలను తడిపే రైతు, కౌలు రైతు కాళ్లరిగేలా బ్యాంకుల చుట్టూ తిరిగినా రుణాలందవు. ఎవరికైనా అందినా లక్ష లోపు తీసుకున్న వారే ఎక్కువ. మద్దతు ధర రాక, అతివృష్టి అనావృష్టి, అనారోగ్యం తదితర కారణాల వల్ల ఎవరైనా సకాలంలో కట్టలేక పోతే.. సర్కారు వారి పాట అంటూ ఊరంతా ముందుగా దండోరా వేసి మరీ వారికున్న కొద్దిపాటి పొలాన్నో, ఇంటినో వేలం వేస్తారు. ఈ తతంగంతో మనస్తాపానికి గురై పరువు పోయిందని ఊపిరి తీసుకున్న వారు, ఉన్న ఊరిని వదిలి వలస పక్షుల్లా ఎగిరిపోయి అవస్థలు పడుతున్న అన్నదాతలెంతమందో! కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రుణాలు తీసుకున్న కార్పొరేట్లలో ఎగ్గొట్టిన వారే ఎక్కువని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. గత ఐదేళ్లలోనే పది లక్షల తొమ్మిది వేల 510 కోట్ల రూపాయల రుణాలు మాఫీ అయ్యాయి. తీసుకున్న రుణానికి సంబంధించి 90 రోజులకుపైగా వాయిదా లేదా వడ్డీ చెల్లించకపోయిన వాటిని నాన్ పెర్ఫార్మెన్స్ అసెట్స్ (ఎన్‌పిఎ) అంటారు. ఈ జాబితాలోకి వచ్చిన మొత్తంలో 13 శాతమే అంటే లక్షా 32వేల 36 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. గత పదేళ్లలో రూ.13 లక్షల 22 వేల 309 కోట్లు మాఫీ అయితే, అందులో యుపిఎ పాలనలో 2012 నుంచి 2014 ఆర్థిక సంవత్సరం వరకూ మాఫీ అయినవి 75,227 కోట్లు. మిగతా రూ.12,47,08 కోట్ల రుణాలు మాఫీ చేసింది కాషాయ పార్టీ ఏలుబడి లోనే. ఇలా మాఫీ చేసిన కార్పొరేట్ల పేర్లు వెల్లడించడానికి కూడా సర్కారు అంగీకరించకపోవడం గమనార్హం. కరోనా విరుచుకుపడిన 2019లో కష్టజీవులను ఆదుకోవడానికి చేతులు రాని మోడీ సర్కారు కార్పొరేట్ టాక్స్‌ను 10 శాతం తగ్గించింది. అందువల్ల కార్పొరేట్లకు ఏడాదికి తగ్గిన పన్నులు లక్షా 84 వేల కోట్లు. 2019-20లో పెట్రో ధరల పెరుగుదల ద్వారా రూ.2 లక్షల 40 వేల కోట్ల పన్నులు అదనంగా వసూలు చేశారు. ఇటీవల కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సమావేశంలో మీరు ఎందుకు పెట్టుబడులు పెట్టడం లేదని కార్పొరేట్లను నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. సంపద సృష్టికర్తలుగా చెబుతున్న కార్పొరేట్లు ఉపాధి కల్పనకు పెట్టుబడులు పెట్టలేదని పలు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఆన్‌రాక్ నివేదిక ప్రకారం కోటి రూపాయలకుపైగా విలువైన కార్లు, విల్లాల కొనుగోళ్లు, ఇతర విలాస వస్తువుల కొనుగోళ్లు బాగా పెరిగాయి. బ్యాంకులకు అప్పులు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన విజయ్‌మాల్యా, నీరవ్‌మోడీ తదితరుల చరిత్ర జగమెరిగినదే!

ఏడాదికి రెండున్నర లక్షల కన్నా ఎక్కువ ఆదాయం ఉంటే ఆదాయపు పన్ను కట్టాల్సి ఉంది. వీరిని మోడీ సర్కారు ఊరించి ఉసూరుమనిపిస్తోంది. ట్యాక్స్ కట్టకపోయినా రిటర్న్ సమర్పించాలంటూ వీరిని ట్యాక్స్ నెట్‌లోకి లాగేందుకు ప్రయత్నిస్తోంది. వారి ఆదాయ పరిమితి పెంచితే వస్తువులు, సేవల వినియోగానికి ఖర్చు చేస్తారు. అందువల్ల సరుకుల అమ్మకాలు పెరుగుతాయి. సంక్షోభ సమయంలో ఈ కొనుగోళ్లు ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయి. మరోవైపు దేశం కోసం శ్రమించే రైతులకు ప్రభుత్వం మొండిచేయి చూపుతోంది. 2019లో అట్టహాసంగా ప్రకటించిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పి.ఎం కిసాన్) కింద కేంద్రం సహాయం అందించే రైతుల్లో ఎనిమిది కోట్ల మంది అంటే మూడింట రెండొంతుల మందికి మొండిచేయి చూపారు. 2019 ఫిబ్రవరిలో తొలి విడతకూ, 2022 మే-జూన్‌లో 11వ విడతకూ మధ్య లబ్ధిదారుల సంఖ్య 11.84 కోట్ల నుంచి 3.87 కోట్లకు తగ్గింది. చేసిన అప్పు ఎలాగైనా తీర్చాలనేది సామాన్యుడు, రైతన్న తపన కాగా, ఎగ్గొట్టే అన్ని అవకాశాలు కార్పొరేట్లకు ఇస్తోంది కాషాయ ప్రభుత్వమే. సామాన్యుల కొనుగోలు శక్తి పెరిగేలా ఆర్థిక విధానాలు మారితేనే దేశానికి రక్ష.

మహనీయుల మాట

ఆహారం రుచిగా లేదని
ఫిర్యాదు చేసే ముందు
తినడానికి ఏమీ లేని
పేదవారి గురించి ఆలోచించు.
- మదర్ థెరిస్సా

విశ్లేషణ

ఉద్యోగుల తొలగింపు సంక్షోభాన్ని పరిష్కరిస్తుందా?

వి. రాంభూపాల్

గత వారం రోజుల్లో ట్విట్టర్ 50 శాతం ఉద్యోగులను (12 వేల మందిని), అమెజాన్ 10 వేల మందిని, ఫేస్‌బుక్ ఆధ్వర్యంలోని మెటా కంపెనీ 3 వేల మందిని తొలగించాయి. ఇంతేకాదు, లక్ష పదిహేను వేల మంది పని చేస్తున్న ఇంటెల్ 20 శాతం, స్నాప్ 20 శాతం, రాబిన్‌హుడ్ 13 శాతం ఉద్యోగులను, సేల్స్‌ఫోర్స్ 2 వేల మందిని, ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ 2,500 మందిని, మైక్రోసాఫ్ట్ వెయ్యి మంది ఉద్యోగులను ఇంటికి పంపాయి. వీరు కాకుండా మరో లక్ష మంది లే ఆఫ్‌ల ద్వారా పని, జీతం లేకుండా త్రిశంకు స్వర్గంలో వున్నారు. వివిధ కంపెనీలు కొత్త నియామకాలకు ఇంటర్వ్యూలు పూర్తి చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చి, జాయినింగ్ లెటర్లు ఇవ్వకుండా సుమారు లక్ష మంది భవిష్యత్తును ఆందోళనలో వుంచాయి. టిసిఎస్ సంస్థ ఉద్యోగులకు లే ఆఫ్ ప్రకటించనున్నదని వార్తలు వస్తున్నాయి. మూన్ లైటింగ్, ఫేక్ సర్టిఫికెట్స్ లాంటి పేర్లతో గత సెప్టెంబర్ నుండి ఐ.టి ఉద్యోగుల తొలగింపు భారీగా పెరిగింది. ఈ విషాద క్రమం ఇంతటితో పూర్తయినట్లు కాదు. అసలు మాంద్యం ప్రభావం ముందుంది అంటున్నారు నిపుణులు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు రానున్న ప్రమాద హెచ్చరికలు చేసేస్తున్నాయి. 'ఉన్న డబ్బును కార్లకు, టీవీలకు, జల్సాలకు ఖర్చు చేయకండి...' అంటూ పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలతో పాటు అమెజాన్ చీఫ్ జెఫ్ బెజోస్ లాంటి దిగ్గజ వ్యాపార సంస్థల అధినేతలు ఆపత్కాల ప్రవచనాలు చేస్తున్నారు. ఈ ప్రళయం మనలను తాకదు అంటూ చెప్పిన మన దేశ పాలకులు, ఆర్థిక నిపుణులు గొంతులు సవరించుకుంటున్నారు. శనివారం హైదరాబాద్‌లో రిజర్వు బ్యాంక్ నిర్వహించిన ఒక సెమినార్‌లో సాక్షాత్తు ఆర్‌బిఐ గవర్నర్ రానున్నది ముప్పేనని, అందుకు అందరూ సిద్ధం కావాలన్నారు. ఇవన్నీ ఎందుకంటే...ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవడానికి అనడం...'తాటి చెట్టు ఎందుకెక్కావంటే దూడ గడ్డి కోసం' అనే కాకమ్మ కథ లాగా వుంది. ఆర్థిక సంక్షోభం ఎందుకు వస్తుంది? దాన్ని ఎలా పరిష్కరించాలి? అని పెట్టుబడిదారీ వ్యవస్థకు వుండదు. అందుకే సమస్యలన్నింటికీ ఉద్యోగుల తొలగింపే పరిష్కారమనుకుంటారు.

ఆర్థిక సంక్షోభం ఎందుకు వస్తుంది?

క్లుప్తంగా అర్థం చేసుకోవాలంటే సరుకుల ఉత్పత్తికి, వాటి వాడకానికి మధ్య ఏర్పడే వ్యత్యాసమే సంక్షోభానికి మూల కారణం. ఉత్పత్తి అయిన సరుకులన్నీ ఎందుకు అమ్ముడు పోవంటే పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పత్తికి ఉపయోగించే యంత్రాలు, పరికరాలు, ముడి సరుకు, ఇంధనం లాంటి ఉత్పత్తి సాధనాలు వ్యక్తిగత ఆస్తిగా మారి కొద్దిమంది చేతుల్లోకి చేరాయి. ఉత్పత్తి కోసం అయిన మొత్తం శ్రమ ఖర్చుకు సరిపడ వేతనాలు ఇవ్వకుండా యాజమాన్యం శ్రామికుల (మేధో శ్రమ, శారీరక శ్రమ) నుండి అదనపు విలువను కొల్లగొట్టి సంపన్నులు అవుతారు. ప్రజలు బికారులు అవుతారు. అందువల్ల ఉత్పత్తి అయిన సరుకులన్నింటిని ప్రజలు కొనలేరు. దీంతో సరుకుల నిల్వ ఏర్పడుతుంది. ఈ నిల్వలను అమ్ముకోవడానికి పెట్టుబడిదారులు అనేక ఎత్తులు వేస్తారు. ఉత్పత్తి తగ్గిస్తారు, కొత్త యంత్రాలతో తక్కువ మందితో ఎక్కువ ఉత్పత్తి చేస్తారు. వీటివల్ల కార్మికుల తొలగింపు పెరుగుతుంది. చిన్న చిన్న పరిశ్రమలు, ప్రభుత్వాల ఆశీస్సులు లేని పరిశ్రమలు పెద్ద కంపెనీల పోటీకి నిలబడలేక దివాళా తీస్తాయి. లేదా పెద్ద కంపెనీలలో విలీనం అయిపోతాయి. దీనివల్ల మరికొంత మంది ఉపాధి కోల్పోతారు. అప్పటికే వున్న నిరుద్యోగులకు వీరు తోడవుతారు. ఇలా ఉపాధి లేని వారి కొనుగోలు శక్తి తీవ్రంగా తగ్గిపోతుంది. పెట్టుబడిదారీ సంక్షోభం మరింత తీవ్రమై ప్రపంచ ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుంది. 2008లో ఇలాంటి స్థితే అమెరికాలో వచ్చి ప్రపంచ సంక్షోభంగా మారింది. మరల 14 సంవత్సరాల లోపే ప్రపంచం ఆర్థిక సంక్షోభం ముగింట నిలిచింది.

ప్రపంచ ఆర్థిక సంక్షోభం

ప్రపంచ అభివృద్ధి 2021లో 6.0 శాతం నుండి 2022లో 2.7 శాతానికి, 2023లో 2.3 శాతానికి తగ్గిపోతున్నట్లు 2022 అక్టోబర్‌లో ఐఎంఎఫ్ ప్రకటించిన ప్రపంచ ఆర్థిక నివేదిక తెలిపింది. గత పది సంవత్సరాల్లో ఇదే అత్యంత బలహీనమైన ప్రపంచ అభివృద్ధి. 2023 అక్టోబర్ నాటికి అమెరికాలో ఆర్థిక మాంద్యం రావడం నూరు శాతం జరగవచ్చునని బ్లూమ్‌బెర్గ్ అంచనా వేసింది. ప్రపంచ ద్రవ్యోల్బణం 2021లో 4.7 శాతం నుండి 2022లో 8.8 శాతానికి పెరుగుతుందని అంచనా. 2008లో ప్రపంచ ఆర్థిక సంస్థలు కుప్పకూలిపోవడంతో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నుంచి ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ కోలుకోలేకపోతుంది. ప్రపంచ జిడిపి వృద్ధి 2009లో 5.4 శాతం వుండగా, 2019 నాటికి 2.8 శాతానికి దిగజారింది. ఈ పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి రావడంతో ఆర్థిక వ్యవస్థలు ఘోరంగా పతనమయ్యాయి. కరోనా పోయినా ప్రపంచ అభివృద్ధి మాత్రం 2.7 శాతం దగ్గరే నిలిచిపోయింది. మన దేశంలో 2019-20లో స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) రూ.71,28,238 కోట్లు ఉంటే, 2021-22 నాటికి రూ. 68,11,471 కోట్లకు పడిపోయింది. 2023 నాటికి 8.7 శాతం అభివృద్ధి సాధిస్తామని మార్చిలో రిజర్వు బ్యాంకు అంచనా వేసింది. నెలలు గడుస్తున్న కొద్దీ ఈ సంఖ్య క్షీణిస్తున్నది. ఏప్రిల్‌లో 7 శాతం, అక్టోబర్‌లో 6.5 శాతానికి తగ్గించుకున్నారు. మార్చి వచ్చే నాటికి ఈ సంఖ్య రూపాయి విలువ లాగా ఎక్కడి వరకు దొర్లుతూ పోతుందో చూడాలి.

కార్పొరేట్లకు ప్యాకేజీలు ఇస్తే... ప్రజల కొనుగోలు ఎలా పెరుగుతుంది?

పెట్టుబడిదారీ వ్యవస్థలో అంతర్భాగంగా వున్న ఆర్థిక సంక్షోభాన్ని కరోనా పైకి నెట్టి, ప్రపంచ కుబేర సంస్థలు వివిధ దేశాల ప్రభుత్వాల నుండి ఆర్థిక ప్యాకేజీల (ఉద్దీపన పథకాలు) పేరుతో భారీగా ప్రజల సంపదను కాజేశాయి. అమెరికా 1.9 లక్షల కోట్ల డాలర్లు (1.9 ట్రిలియన్ డాలర్లు), యూరోపియన్ యూనియన్ 1.8 లక్షల కోట్ల యూరోల (2.2 ట్రిలియన్ డాలర్లు) ప్యాకేజీలలో కార్పొరేటు కంపెనీలు అత్యధికం దోచుకున్నాయి. ఇలా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు ప్రకటించిన ప్యాకేజీల విలువ 16.9 ట్రిలియన్ డాలర్లు ఉంటుందని ఐఎంఎఫ్ ప్రకటించింది. మన దేశంలో బిజెపి ప్రభుత్వం ఉద్దీపన పథకాలలో భాగంగా కార్పొరేట్ పన్ను రేటును 30 శాతం నుండి 22 శాతానికి తగ్గించింది. కరోనాకు సంబంధం లేకుండానే గత ఐదు సంవత్సరాల్లో 10.72 లక్షల కోట్ల బడా కార్పొరేట్ రుణాలు రద్దు చేశారు. ఇది కాకుండా 13 కంపెనీలు వివిధ బ్యాంకుల్లో తీసుకున్న రూ.4.5 లక్షల కోట్ల రుణాలను కేవలం 1.61 లక్షల కోట్లకు 'సెటిల్' చేశారు. కరోనా కాలంలో ప్రజలు తీవ్రమైన కష్టాల్లో వుంటే కార్పొరేట్ దిగ్గజాలు మాత్రం మరింత బలపడ్డాయి. ముఖేష్ అంబానీ, ఆదానీలు గంటకు రూ. 90 కోట్లు సంపాదిస్తూ ప్రపంచ కుబేరులుగా మారారు. దేశంలోని 24 శాతం మంది భారతీయులు నెలకు రూ. 3000 కంటే తక్కువ ఆదాయం పొందుతుంటే వారి కొనుగోలు శక్తి ఎలా పెరుగుతుంది? ప్రపంచంలో ప్రతి నిమిషం 11 మంది ఆకలితో మరణిస్తున్నారని ఆక్స్‌ఫాం తెలిపింది. ప్రపంచ జనాభాలో సుమారు 82 కోట్ల మంది పోషకాహారం అందక బాధపడుతున్నారు. 15 కోట్ల మంది పిల్లలు సరైన ఎదుగుదల లేకుండా జీవిస్తున్నారు. 2019లో 18.7 కోట్ల మంది నిరుద్యోగులుగా వుంటే 2022 నాటికి 20.5 కోట్లకి పెరిగారు. కరోనా సమయంలో ప్రపంచం మొత్తంలో పేదరికం లోకి దిగజారిన పేదల సంఖ్యలో భారతదేశం లోనే 60 శాతం మంది వున్నారంటే పరిస్థితి తీవ్రత అర్థం చేసుకోవచ్చు. 2021లో 68 లక్షల మంది వేతన జీవులు ఉపాధి కోల్పోయారు. 2013లో ఉద్యోగాలు వున్న భారతీయుల సంఖ్య 44 కోట్లు వుంటే 2021 నాటికి 38 కోట్లకు పడిపోయింది. ఈ కారణాల వల్లనే ప్రపంచం లోనూ, భారతదేశంలోనూ ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రమవుతుంది.

దేశంలో ఐ.టి రంగం

దేశంలో ఐ.టి ఉద్యోగులు 30 లక్షల మంది వున్నారు. కరోనా సమయంలో ఆన్‌లైన్ వ్యాపార లావాదేవీలు పెరగడంతో భారతదేశం లోని ఐ.టి కంపెనీల్లో ఉపాధి అవకాశాలు పెరిగాయి. కంపెనీలు భారీగా లాభపడ్డాయి. భారత ఐ.టి రంగం అభివృద్ధిని చూసి ఇదంతా మా గొప్పే అని కేంద్ర పాలకులు భుజాలు చరుచుకున్నారు. దేశంలోని ఐ.టి కంపెనీల్లో అతి పెద్దవైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్ రెవిన్యూలో దాదాపు 80 శాతానికి పైగా ఉత్తర అమెరికా, యూరోపియన్ మార్కెట్ల నుంచే వస్తుంది. ఈ దేశాల్లో వచ్చే సంక్షోభ ప్రభావం భారత ఐ.టి రంగంపై తీవ్రంగా వుంటుంది. ఇప్పటికే గత ఏడాదితో పోలిస్తే 18 శాతం నియామకాలు ఐ.టి రంగంలో తగ్గాయి. కేవలం ఐ.టి రంగానికే ఇది పరిమితం కాలేదు. విద్యా రంగానికి చెందిన ఎడ్ టెక్ కంపెనీలు కూడా ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. లాక్‌డౌన్ కాలంలో విద్యాలయాలు మూతపడడంతో ఆన్‌లైన్ విద్యతో ఈ కంపెనీలు భారీగా లాభపడ్డాయి. బైజూస్ లాంటి ఎడ్ టెక్ కంపెనీలకు గిరాకీ బాగా ఉండేది. ప్రస్తుతం ఈ సంస్థ రూ.4,500 కోట్ల నష్టాల్లో వున్నట్లు ప్రకటించి, 2,500 మంది ఉద్యోగులను తొలగించింది. వేదాంతు, లిడో లెర్నింగ్, అన్ అకాడమీ లాంటి ఎడ్ టెక్ కంపెనీలూ ఇదే తరహాలో తొలగింపులు తీవ్రం చేశాయి. అలాగే బ్లింకిట్ 1600 మందిని, కార్స్ 24 కంపెనీ, ట్రెల్, మీషో, ఫ్రంట్ రో, ఫార్ ఐ, రూఫీక్, లిడో లాంటి అనేక కంపెనీలు ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో దేశ ప్రజల కొనుగోలు శక్తి మరింతగా తగ్గి ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్రం చేస్తున్నది. అయినప్పటికీ ఈ విపత్తు గురించి మన పాలకులకు ఏ మాత్రం పట్టడంలేదు. ఈ పరిస్థితులను కూడా ఉపయోగించుకొని మత రాజకీయాలు చేయడానికి సిద్ధం అవుతున్నట్లు కనిపిస్తుంది. దేశ ప్రధాని అనేక దేవస్థానాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పద్ధతి, ఆ సందర్భంగా ఆయన చేస్తున్న ప్రసంగాలు ఇందుకు నిదర్శనాలు. అయోధ్యలో 2024 జనవరి నాటికి రామాలయ నిర్మాణం ఆయన లక్ష్యంగా వుంది. ప్రపంచంలో అనేక దేశాల్లో ఉద్యోగుల తొలగింపునకు, వేతనాల కుదింపునకు, పెన్షన్ సౌకర్యాల కోతలకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు పెరుగుతున్నాయి. సంక్షోభం ప్రపంచ వ్యాప్తమైనపుడు పోరాటాలు ప్రపంచ వ్యాప్తం అవుతాయి. తక్షణ సమస్యలపై పోరాడుతూనే ఆర్థిక సంక్షోభానికి మూలమైన పెట్టుబడిదారీ వ్యవస్థలో వచ్చే సంక్షోభం గురించి అధ్యయనం చేసే శక్తులు పెరుగుతున్నాయి. ఈ వ్యవస్థ సమూల మార్పు కోసం అనేక కొత్త తరాలు, కొత్త పద్ధతుల్లో ప్రయత్నాలు చేస్తున్నాయి. వాటిలో భాగస్వాములు కావడం అభ్యుదయ శక్తుల కర్తవ్యం.

/ వ్యాసకర్త : సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు /

★



> ఈ నేపథ్యంలో దేశ ప్రజల కొనుగోలు శక్తి మరింతగా తగ్గి ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్రం చేస్తున్నది. అయినప్పటికీ ఈ విపత్తు గురించి మన పాలకులకు ఏ మాత్రం పట్టడంలేదు. ఈ పరిస్థితులను కూడా ఉపయోగించుకొని మత రాజకీయాలు చేయడానికి సిద్ధం అవుతున్నట్లు కనిపిస్తుంది. దేశ ప్రధాని అనేక దేవస్థానాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పద్ధతి, ఆ సందర్భంగా ఆయన చేస్తున్న ప్రసంగాలు ఇందుకు నిదర్శనాలు. అయోధ్యలో 2024 జనవరి నాటికి రామాలయ నిర్మాణం ఆయన లక్ష్యంగా వుంది.

అంతర్జాతీయం

ఉత్తర కొరియా క్షిపణులపై ఉలుకెందుకు!

ఎం. కోటేశ్వరరావు

ఉత్తర కొరియా ఖండాంతర క్షిపణి ప్రయోగాలను ఖండించేందుకు, మరిన్ని ఆంక్షలను మోపేందుకు సోమవారం నాడు జరిగిన భద్రతా మండలి సమావేశం చైనా, రష్యా అభ్యంతరాలతో ఎలాంటి ప్రకటన చేయకుండానే ముగిసింది. దీంతో ఒత్తిడి పెంచేందుకు అధ్యక్ష స్థానం పేరుతో ఖండన ప్రకటనకు అమెరికా ప్రతిపాదించింది. నవంబరులో ఘనా ప్రతినిధి అధ్యక్షత వహిస్తుండగా డిసెంబరులో మన దేశ వంతు రానుంది. పదిహేనుకు గాను భారత్‌తో సహా ఎనిమిది భద్రతా మండలి సభ్యదేశాలు, అమెరికాను అనుసరించే మరో ఆరు...14 దేశాలు ఉత్తర కొరియాను ఖండిస్తూ చేసిన ప్రకటనను అమెరికా ప్రతినిధి మండలి సమావేశంలో చదివి వినిపించారు. ఉత్తర కొరియా నవంబరు 18వ తేదీన తన దగ్గర ఉన్న శక్తివంతమైన క్షిపణి ప్రయోగం జరిపిందని, అది అమెరికా ప్రధాన భూభాగం మీద కూడా దాడి చేసే సత్తాకలిగినదని జపాన్ రక్షణ మంత్రి హమదా చెప్పాడు. ఈ క్షిపణి జపాన్ తీరానికి 200 కిలోమీటర్ల దూరంలోని సముద్రంలో పడింది.

కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు పెరగటం. వైరుధ్యం తీవ్రం కావటం పట్ల తాము కూడా ఆందోళన చెందుతున్నట్లు సోమవారం నాడు ఐరాసలో చైనా రాయబారి ఝూంగ్ జున్ అన్నాడు. అయితే భద్రతా మండలి ఉద్రిక్తతలను సడలించటానికి బదులు ఉత్తర కొరియాను ఖండించటం పైనే దృష్టి పెడుతోందని విమర్శించాడు. ఉత్తర కొరియా న్యాయమైన ఆందోళనలకు ప్రతిస్పందనగా వాస్తవికమైన ప్రతిపాదనలను ముందుకు తెచ్చేందుకు అమెరికా చొరవ తీసుకోవాలని ఝూంగ్ అన్నాడు. అన్ని పక్షాలూ సంయమనం పాటించాలని, జాగ్రత్తగా మాట్లాడాలని హితవు పలికాడు. రష్యా ప్రతినిధి అనా విస్టిజెనీవా మాట్లాడుతూ ఏకపక్షంగా ఆయుధ విసర్జనకు ఉత్తర కొరియాపై అమెరికా ఒత్తిడి తెస్తున్నదని, అమెరికా, దాని అనుచర దేశాలు జరిపిన సైనిక విన్యాసాల కారణంగానే క్షిపణి పరీక్షలు జరిపినట్లు చెప్పారు. అమెరికా రాయబారి లిండా థామస్ గ్రీన్ ఫీల్డ్ మాట్లాడుతూ బీజింగ్, మాస్కో అడ్డుకుంటున్న కారణంగానే ఉత్తర కొరియాకు ఆ ధైర్యం వస్తున్నదని, ఈ రెండు దేశాలూ ఈశాన్య ఆసియా, మొత్తం ప్రపంచానికి ముప్పు తెస్తున్నదని గగ్గోలు పెట్టారు. తమకు శత్రువుల నుంచి అణు ముప్పు కొనసాగుతున్నట్లయితే అణ్వాయుధాల తయారీతో సహా అన్ని రకాలుగా...తమ పార్టీ, ప్రభుత్వం కూడా దృఢంగా ఎదుర్కొంటాయని ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ ప్రకటించాడు. ఉత్తర కొరియా అణు, క్షిపణి కార్యక్రమాలను నిరోధించే పేరుతో 2006 నుంచి భద్రతా మండలి ఆంక్షలను విధిస్తూ తీర్మానాలు చేస్తున్నది.

ఒక పథకం ప్రకారం అమెరికా, దాని మిత్ర దేశాలు తమ పథకాలు, ఎత్తుగడల్లో భాగంగా అనేక ప్రాంతాల్లో ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నాయి. అలాంటి వాటిలో చైనా, రష్యాలతో సరిహద్దులను కలిగి ఉన్న కొరియా ద్వీపకల్పం ఒకటి.

ఐరాస ప్రధాన కార్యదర్శి గుటెరస్ రెచ్చగొట్టే పనులకు పూనుకోవద్దని తమను హెచ్చరించటంపై ఉత్తర కొరియా ఆందోళన వ్యక్తం చేసింది. ఐరాస ఏర్పాటు, దాని నిబంధనలు, లక్ష్యాలు...అన్ని అంశాల్లో నిష్పాక్షికత, వాస్తవికత, సమానత్వం పాటించాల్సిన ఐరాస ప్రధాన కార్యదర్శి గుటెరస్ అమెరికా తొత్తు మాదిరిగా వ్యవహరిస్తున్నారని ఉత్తర కొరియా మంత్రి పేర్కొన్నారు. ఆందోళనకరంగా ఉన్న భద్రతా వాతావరణంలో ఆత్మరక్షణకు అన్ని చర్యలూ తీసుకోవాల్సి ఉంటుందని తమ దేశం స్పష్టం చేసిందని, అమెరికా, దాని చేతి కింద ఉండే ప్రమాదకరమైన మిలిటరీ సహకారంతో ఈ ప్రాంతంలో సృష్టిస్తున్న ఉద్రిక్తతల కారణంగానే ఇదంతా జరుగుతుండగా అమెరికాను వదలి ఐరాస తమను మాత్రమే తప్పు పట్టటం ఏమిటని ఉత్తర కొరియా ప్రశ్నిస్తున్నది. పద్దెనిమిదవ తేదీన ఆ దేశ అధినేత కిమ్ పర్యవేక్షణలో జపాన్ మీదుగా 1,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సముద్రంలో పడిన క్షిపణి గురించి అమెరికా, దాని భజన బృందం నానా యాగీ చేస్తున్నది. ఈ క్షిపణి పరీక్ష జరిగిన వెంటనే అమెరికా-జపాన్ వైమానిక దళాలు జపాన్ సముద్రంపై విన్యాసాలు జరిపి ఉత్తర కొరియాను బెదిరించినప్పటికీ గుటెరస్‌కు పట్టలేదు.

ఆగస్టు నెల నుంచి అమెరికా - దక్షిణ కొరియా అనేక చిన్నాచితక వాటితో పాటు ఐదు భారీ మిలిటరీ విన్యాసాలు జరిపిన సంగతి, గడచిన రెండు నెలలుగా రోజూ ఏదో ఒక క్షిపణి ప్రయోగం... పశ్చిమ దేశాల మీడియా, గుటెరస్ వంటి వారికి కనిపించదని అనుకోవాలా లేక చూసేందుకు నిరాకరిస్తున్నట్లా? నవంబరు ఐదవ తేదీన రెండు దేశాలూ 240 విమానాలతో గతంలో ఎన్నడూ జరపని డ్రిల్లు జరిపిన తరువాతే 18వ తేదీన కిమ్ తమ దగ్గర ఉన్న తీవ్రమైన క్షిపణిని వదిలి వారికి చూపించాడు. ఐదవ తేదీకి ముందు కూడా కొన్నింటిని ప్రయోగించాడు. అమెరికా బెదిరింపులు పెరిగిన పూర్వ రంగంలో సెప్టెంబరు తొమ్మిదవ తేదీన ఉత్తర కొరియా పార్లమెంటు ఆమోదించిన ఒక బిల్లు ప్రకారం దేశ రక్షణకు అవసరమైతే అణ్వస్త్రాల ప్రయోగానికి కూడా అధ్యక్షుడికి అనుమతి ఇచ్చారు.

గతంలో ఇరాక్ మీద దాడి జరిపి సద్దామ్‌ను హతమార్చాలని పథకం వేసిన అమెరికా దానికి ముందు పచ్చి అబద్ధాలను ప్రచారం చేసింది. సద్దామ్ మారణాయుధాలను గుట్టలుగా పోసి పరిసర దేశాలకు ముప్పుగా మారాడని చెప్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఉత్తర కొరియాను కూడా అదే మాదిరి బూచిగా చిత్రిస్తున్నారు. ప్రపంచంలో అనేక దేశాలు క్షిపణి ప్రయోగాలను నిరంతరం జరుపుతూనే ఉంటాయి. కానీ ఉత్తర కొరియా జరిపినపుడు తమ మీద దాడి జరుగుతున్నట్లుగా జనాన్ని భ్రమింపచేసేందుకు సొరంగాల్లోకి, ఇతర రక్షిత ప్రాంతాలకు వెళ్లాలని జపాన్ ప్రభుత్వం తన దేశ ప్రజలను కోరింది. ఇంతవరకు ఒక్కసారి కూడా విఫలమైన క్షిపణులు గానీ మరొకటి గానీ జపాన్ భూభాగంపై పడిన దాఖలా లేదు. దానికి సుదూరంగా సముద్రంలో మాత్రమే పడ్డాయి. ఉత్తర కొరియా వద్ద శక్తివంతమైన క్షిపణులు ఉన్నది వాస్తవం, ఇతర దేశాల మాదిరి నిరంతరం వాటి పరిధిని పెంచేందుకు పరిశోధనలు చేస్తున్నారు. అణు కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నారు. ప్రపంచాన్ని తన మిలిటరీ శక్తితో శాసించాలని చూస్తున్న అమెరికా ఏకంగా తన ముంగిట ఉన్నప్పుడు ఉత్తర కొరియా తన భద్రతను తాను చూసుకోకుండా ఎలా ఉంటుంది? అమెరికా, జపాన్ దేశాల వద్ద క్షిపణులను పసిగట్టి వాటిని కూల్చివేసే ఆధునిక వ్యవస్థలున్నాయి. అందుకే వాటి రాడార్లకు దొరక్కుండా వేగంగా, తక్కువ ఎత్తులో ఎగురుతూ సుదూరంలోని లక్ష్యాలను ఛేదించే సూపర్ సోనిక్ క్షిపణుల కోసం నిరంతరం తన అస్త్రాలకు పదును పెడుతున్నది. ఉత్తర కొరియా ఇంతవరకు మరొక దేశం మీద దాడికి దిగిన దాఖలాల్లేవు. అమెరికా ఆయుధాలను మిత్ర దేశాలకు ఇస్తున్నట్లుగానే ఉత్తర కొరియా కూడా తన మిత్ర దేశాల నుంచి సాయం పొందటంలో తప్పేముంది?

ఉత్తర కొరియా దగ్గర ఎంత దూరంలోని లక్ష్యాలనైనా ఛేదించగల క్షిపణులు ఉన్నట్టు ఇంతవరకు నిర్ధారణ లేదు. ఉత్తర కొరియా ఒక దుష్ట దేశంగా చిత్రించేందుకు పెద్ద ఎత్తున ప్రచార దాడి జరుగుతున్నది. వారి దగ్గర పదిహేను వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి అమెరికా లోని ఏ ప్రాంతం మీదైనా దాడి చేయగల సత్తా కలిగిన క్షిపణులున్నాయని జపాన్ రక్షణ మంత్రి సుకాజు హమడా ప్రకటించాడు. - మమ్మల్ని రక్షిస్తామని చెబుతున్న మీ మీదే దాడి చేయగల క్షిపణులు కిమ్ దగ్గర ఉన్నట్లు జపాన్ చెప్పటం అమెరికాను రెచ్చగొట్టటం తప్ప మరొకటి కాదు. శుక్రవారం నాడు వదిలిన క్షిపణి ఒకేసారి అనేక బాంబులను మోసుకుపోగలదు. రక్షణ వ్యవస్థలను తప్పించుకోగలదు-అని కొందరు విశ్లేషించారు. 2017లో చివరి సారిగా ఉత్తర కొరియా అణుపరీక్షలు జరిపింది. అప్పటి నుంచి అమెరికా రెచ్చగొడుతూనే ఉంది. దానిలో భాగంగా గత ఐదేళ్లలో తొలిసారిగా నవంబరు మొదటి వారంలో పెద్ద మొత్తంలో అస్త్రాలను మోసుకుపోగల బి-1బి బాంబర్లను అమెరికా ఐదింటిని దక్షిణ కొరియాకు తరలించింది. ఆంక్షలను కఠినతరం గావించేందుకు అమెరికా పూనుకోవటం, చైనా, రష్యా వాటిని వీటో చేయటం జరుగుతోంది. తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడు వస్తాడు అన్నట్లుగా సాంకేతిక పరిజ్ఞానం ఒకరి సొత్తు కాదు. వెనుకా ముందూ ఉండటం తప్ప. అమెరికా ఇప్పుడు ఆర్థికంగా, మిలిటరీ పరంగా అనేక దేశాలను బెదిరిస్తున్నది, ప్రలోభపెడుతున్నది, లొంగదీసుకుంటున్నది. ఉత్తర కొరియా, ఇరాన్ వంటివి దానికి కొరకరాని కొయ్యలుగా మారాయి. నిరంతరం ఎక్కడో అక్కడ ఉద్రిక్తతలను రెచ్చగొట్టే క్రమంలో ఇప్పుడు అమెరికా ఆసియాలో చిచ్చుపెట్టింది. గడచిన మూడు దశాబ్దాలుగా అమెరికా బెదిరింపులకు లొంగని ఉత్తర కొరియాను ఇప్పుడు అదుపు లోకి తెచ్చుకోవాలనుకోవటం అమెరికా పగటి కల తప్ప మరొకటి కాదు.

★

> అమెరికా ఇప్పుడు ఆర్థికంగా, మిలిటరీ పరంగా అనేక దేశాలను బెదిరిస్తున్నది, ప్రలోభ పెడుతున్నది, లొంగదీసుకుంటున్నది. ఉత్తర కొరియా, ఇరాన్ వంటివి దానికి కొరకరాని కొయ్యలుగా మారాయి. నిరంతరం ఎక్కడో అక్కడ ఉద్రిక్తతలను రెచ్చగొట్టే క్రమంలో ఇప్పుడు అమెరికా ఆసియాలో చిచ్చుపెట్టింది. గడచిన మూడు దశాబ్దాలుగా అమెరికా బెదిరింపులకు లొంగని ఉత్తర కొరియాను ఇప్పుడు అదుపు లోకి తెచ్చుకోవాలనుకోవటం అమెరికా పగటి కల తప్ప మరొకటి కాదు.

వర్సిటీలపై పెత్తనానికి కేంద్రం యత్నం

- కేరళ గవర్నర్ వైఖరితో ఉన్నత విద్యా రంగంలో సంక్షోభం
- అన్ని రాష్ట్రాలు ఐక్యంగా ఎదుర్కోవాలి
- మీడియా ఇంటర్వ్యూలో కేరళ న్యాయ శాఖ మంత్రి రాజీవ్

తిరువనంతపురం : రాజ్యాంగంలో పేర్కొన్న రాష్ట్రాల జాబితాలోని అంశంపై అసెంబ్లీలు ఆమోదించిన చట్టం చెల్లుబాటు అవుతుందా లేక కేంద్ర చట్ట నిబంధనలు వర్తిస్తాయా అనే రాజ్యాంగపరమైన ప్రశ్నపై న్యాయవ్యవస్థను కేరళ ప్రభుత్వం సంప్రదిస్తున్నదని కేరళ న్యాయ శాఖ మంత్రి పి.రాజీవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని 11 మంది వైస్ ఛాన్సలర్లకు కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ నోటీసులు ఇవ్వడంతో తలెత్తిన ప్రస్తుత వివాదాన్ని కేవలం కేరళకే పరిమితం కాదని ఓ ప్రముఖ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజీవ్ చెప్పారు. మొత్తంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను తన గుప్పెట్లో పెట్టుకోవాలనే పెద్ద కుట్రే దీనిలో దాగి ఉందన్నారు. అసలు ఈ విశ్వవిద్యాలయాలపై చెలరేగిన వివాదానికి నేపథ్యం ఏమిటని చూసినట్లైతే, కేరళ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లందరినీ తొలగించేందుకు గవర్నర్ చర్యలు తీసుకోవడంతో సహా ఇటీవల జరిగిన పరిణామాలతో కేంద్ర రాష్ట్ర శాసన సామర్థ్యాల సంబంధించి పలు ప్రశ్నలు తలెత్తాయి. యుజిసి చట్టం-1956కు గల ప్రాముఖ్యత, ప్రతిసారీ యుజిసి జారీ చేసే మార్గదర్శకాల గురించి కూడా వివాదం తలెత్తింది. రాజ్యాంగంలో సెక్షన్ 66 (ముసాయిదా రాజ్యాంగంలోని 57ఎ)ను ప్రవేశపెడుతూ డాక్టర్ అంబేద్కర్, ప్రతిపాదిత 57ఎ, కేంద్రానికి కొంతపరిమితి మేరకు పరిశోధనా సంస్థలను సమన్వయం చేసే అధికారాలను ప్రతిపాదిస్తోందని పేర్కొన్నారు. ఆ పరిశోధనా సంస్థల్లోని ప్రమాణాలను దిగజారకుండా చూడాల్సిన బాధ్యత కూడా కేంద్రంపై వుందన్నారు. ఉమ్మడి ప్రమాణాలను నెలకొల్పడం గురించి కూడా ఆయన మాట్లాడారు. కాగా, కేంద్రం నుండి నిధులు పొందాలంటే రాష్ట్రాలు, విశ్వవిద్యాలయాలు నిర్దిష్ట ప్రామాణికాలను పాటించాలనే రూపంలో 1990ల్లో సుప్రీంకోర్టు వివరించింది. కానీ ఈనాడు, యుజిసి, కేంద్రం, రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ఆర్థిక సాయాన్ని ఒక వైపు తగ్గిస్తూ, మరోవైపు ఆ విశ్వవిద్యాలయాలపై పాలనాపరమైన, విద్యా సంబంధమైన నియంత్రణను కూడా కలిగివుండేందుకు ప్రయత్నిస్తున్నాయి. కేరళ టెక్నికల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ నియమించే విషయంపై ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యం, ఆ తర్వాత వరుసగా కేరళలో జరుగుతూ వచ్చిన పరిణామాలతో ఈ అంశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను ఉమ్మడి జాబితాలో పెట్టారు. అయితే, విశ్వవిద్యాలయాల విలీనం, నియంత్రణ అనేది రాష్ట్ర జాబితాలోనే వుంచారు. దేశంలో జాతీయ ప్రాధాన్యత కలిగిన విశ్వవిద్యాలయాలు కొన్ని వున్నాయి. వాటి నిర్వహణా బాధ్యత కేంద్రానిదే, ఇతర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు మాత్రం రాష్ట్ర పరిధిలోకి వస్తాయి. ఇందుకు సంబంధించిన కార్యకలాపాలపై ఎలాంటి ఆంక్షలు లేవు. ప్రస్తుత తరుణంలో కేరళ ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి చర్య గురించి ప్రశ్నించగా, ఇది ఒక్క కేరళకి సంబంధించిన అంశం కాదని, మొత్తంగా జాతీయాంశమని మంత్రి రాజీవ్ అన్నారు. ఈ సమస్యను ఉన్నత న్యాయ వ్యవస్థ రాజ్యాంగ సమన్వయం చూడాలన్నారు. చట్టాలు చేయడమనేది శాసనసభకి గల కీలకమైన విధి. దాన్ని ప్రభుత్వాలు పరిరక్షించుకోవాలని అన్నారు. ఇటీవల కేంద్రం ఇస్తున్న భాష్యాలు కేవలం విశ్వవిద్యాలయాలకే కాదు, రాష్ట్రాల పరిధిలోని అనేక అంశాలను కేంద్ర పరిధిలోకి దారి తీయగలవన్నారు. రాష్ట్రాల అధికారాలను కాపాడుకోవడమే ఇక్కడ ముఖ్యమైనదని, దాన్ని అర్థం చేసుకోవడం ద్వారా ఉన్నత న్యాయస్థానాలు కూడా ఈ సమస్యలను పరిష్కరించాలని తాను భావిస్తున్నానని మంత్రి పేర్కొన్నారు.

రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఐక్య కార్యాచరణతో అన్ని రాష్ట్రాలు కలిసి ఒకతాటిపైకి రావాలన్నారు. సమాఖ్యవాదం సవాలుకు గురయ్యే పరిస్థితి తలెత్తిందని తీసుకోవాలన్నారు. రాష్ట్రాల పరిధిలో వున్న అంశాలన్నింటితో సహ అన్నింటిపై పాలనాపరమైన నియంత్రణను కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా లాక్కోవాలని కేంద్రం చూస్తోందన్నారు. ఇది చాలా విస్తృతమైన సమస్యగా వుందన్నారు. సుప్రీం కోర్టులో కూడా తాము దీన్ని లేవనెత్తుతామన్నారు. ఇది, రాష్ట్రాల హక్కులపై దాడిచేయడమేనని అన్నారు.

అయితే యుజిసి చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించింది కదా, అప్పుడు విశ్వవిద్యాలయాల పనితీరులో కేంద్రం జోక్యం చేసుకోగలదా అని ప్రశ్నించగా, రాష్ట్ర విశ్వవిద్యాలయాల కోసం చట్టం చేసేందుకు పార్లమెంట్‌కు శాసనపరమైన సామర్ధ్యం లేదని ఎట్టకేలకు పార్లమెంట్ నిర్ణయించారని మంత్రి తెలిపారు. అయితే, జాతీయ ప్రాధాన్యత కలిగిన విశ్వవిద్యాలయమైతే అప్పుడు పార్లమెంట్ చట్టాన్ని ఆమోదించవచ్చని అన్నారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా వుండగా జరిగిన అనుభవాన్ని ఆయన వివరించారు.

రాష్ట్రాల చట్టాల కంటే యుజిసి మార్గదర్శకాలు ప్రబలమైనవని, అందువల్ల యుజిసి నిబంధనలను రాష్ట్ర విశ్వవిద్యాలయాలు తప్పనిసరిగా అమలు చేయాలని గంభీర్‌దాన్ కె.గాదవి కేసు (2022)లో సుప్రీంకోర్టు ప్రకటించింది. కానీ ఇక్కడ ఆసక్తికరమైన అంశమేమిటంటే, అంతకుముందు ఇదే కోర్టు భిన్నమైన వైఖరి తీసుకుంది. 2015లో కళ్యాణి మాధవన్ కేసులో సుప్రీం కోర్టు, కేంద్ర విశ్వవిద్యాలయాలకు యుజిసి నిబంధనలు తప్పనిసరని, రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు డైరెక్టరీ వంటివని పేర్కొంది.

గతంలో తాను తీసుకున్న వైఖరులకు పూర్తి భిన్నంగా, సుప్రీం కోర్టు ఇపుడు యుజిసి నిబంధనలను తప్పనిసరిగా అమలుపరచాలని ప్రకటించింది. ఈ భాష్యం, సమాఖ్యవాదంపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ తీర్పు ప్రకారం, ఉమ్మడి జాబితాలోకే వచ్చిన అంశాలపై రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన ఏ రాష్ట్ర చట్టాన్నైనా కేంద్ర ప్రభుత్వం రద్దుచేయవచ్చని ఇది నొక్కి చెబుతోంది.

ఈ తీర్పుకు భాష్యం చెప్పడం ద్వారా కేరళ ఛాన్సలర్ తీసుకున్న వైఖరి దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా రంగంలో సంక్షోభాన్ని సృష్టిస్తోంది. వాస్తవానికి ఈ కొత్త భాష్యం దేశ ఫెడరల్ వ్యవస్థలో కల్లోలాన్ని సృష్టించబోతోంది.

వాయుగుండంతో గుబులు

- కలవరపాటుకు గురవుతున్న అన్నదాతలు
- మదనపల్లిలో సిఎం పర్యటన వాయిదా

ప్రజాశక్తి - యంత్రాంగం

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వల్ల రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. ఆకాశం మేఘావృతమై జల్లులు పడుతుండటంతో అన్నదాతలు కలవరపాటుకు గురవుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వరిపంట కోతకు వచ్చిన దశలో వర్షం పడితే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వాన పడింది. అమలాపురం, అంబాజీపేట, అయినవిల్లి, అల్లవరం మండలాల్లో భారీ వర్షం కురిసింది. పశ్చిమగోదావరి జిల్లాలో పలుచోట్ల తేలికపాటి జల్లులు పడ్డాయి. కాకినాడ జిల్లా ఉప్పాడలో సముద్రం అల్లకల్లోలంగా ఉంది. సముద్రంలో చేపల వేటను అధికారులు నిషేధించారు. ఇప్పటికే వేటకు వెళ్లినవారు తిరిగి వచ్చేయాలని సమాచారం ఇచ్చారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో మోస్తరు నుండి భారీ వర్షాలు పడ్డాయి. వర్షం కారణంగా ఈ నెల 25న మదనపల్లిలో సిఎం వర్చువల్ పర్యటన వాయిదా పడిందని రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. తిరుమలలో ఆకాశం మేఘావృతమై జల్లులు పడ్డాయి. దట్టమైన పొగమంచు వ్యాపించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం దక్షిణాంధ్ర, తమిళనాడు, పుదుచ్చేరి మధ్య తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమలో బుధవారం కొన్నిచోట్ల, ఉత్తర కోస్తాంధ్రలో ఒకటి రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండి తెలిపింది. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గాయి.

ఇసి స్వయంప్రతిపత్తి మాటలకే పరిమితం

- సిఇసిల పదవీకాలం తగ్గడంపై సుప్రీం ఆందోళన

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్ స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం మాటల వరకే పరిమితం చేసిందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 1950లో ఏర్పాటైనప్పటి నుంచి ఉన్న ప్రధాన ఎన్నికల కమిషనర్ల (సిఇసి) పదవీకాలం 2004 తరువాత కేవలం కొన్ని నెలలకు పడిపోవడంతో ఇది స్పష్టమవుతుందని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనానికి నేతృత్వం వహించిన జస్టిస్ కె.ఎం.జోసెఫ్ కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గత యుపిఎ ప్రభుత్వం ఎనిమిదేళ్లలో ఆరుగురు సిఇసిలను మార్చింది, ప్రస్తుత మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడేళ్లలో 2015 నుంచి 2022 వరకూ ఎనిమిది సిఇసిలను మార్చిందని జస్టిస్ జోసెఫ్ గుర్తు చేశారు. ఎన్నికల కమిషనర్ల క్రియాత్మక స్వాతంత్ర్యం కోరుతూ దాఖలైన పిటిషన్ల విచారణలో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

అఫ్తాబ్‌కు పాలిగ్రామ్ పరీక్ష

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన శ్రద్ధా వాల్కర్ హత్య కేసులో నిందితుడు అఫ్తాబ్ అమిన్ పూనావాలాకు పాలిగ్రామ్ పరీక్ష నిర్వహించడానికి మంగళవారం ఢిల్లీ పోలీసులకు కోర్టు అనుమతించింది. ఈ విషయాన్ని ఢిల్లీ పోలీసులు మంగళవారం వెల్లడించారు. అఫ్తాబ్‌కు మరో నాలుగు రోజుల కస్టడీకి ఢిల్లీ పోలీసులకు కోర్టు అనుమతించింది. గతంలో విధించిన ఐదు రోజుల పోలీసు కస్టడీ మంగళవారంతో ముగిసింది.

28న క్రిస్టియన్ మిచెల్ బెయిల్ పిటీషన్ విచారణ

న్యూఢిల్లీ : అగస్తా వెస్ట్‌ల్యాండ్ స్కామ్ కేసులో నిందితుడు క్రిస్టియన్ మిచెల్ జెమ్స్ బెయిల్ పిటీషన్లను ఈ నెల 28న విచారిస్తామని సుప్రీంకోర్టు మంగళవారం ప్రకటించింది. అగస్తా వెస్ట్‌ల్యాండ్‌కు చెందిన 12 వివిఐపి హెలికాప్టర్లను కేంద్ర ప్రభుత్వం కొనుగోలులో చేసిన విషయంలో రూ. 3,600 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ కొనుగోలులో క్రిస్టియన్ మిచెల్ జెమ్స్ మధ్యవర్తిగా ఉన్నట్లు సిబిఐ, ఇడి వేరువేరుగా కేసులు నమోదు చేశాయి. ఈ కేసుల్లో బెయిల్ పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, జస్టిస్ హిమ కోహ్లి, జస్టిస్ జెబి పార్థివాలాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచా రించింది. అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు ఈ విచారణలో పాల్గొనవల్సి ఉందని, ఆయన అందుబాటులో లేనందున విచారణను వాయిదా వేయాలని ఇడి, సిబిఐ న్యాయవాది కోరారు. దీనికి కోర్టు అనుమతించింది. 2018 డిసెంబరులో దుబాయ్ నుంచి మిచెల్ జెమ్స్‌ను మనదేశానికి తీసుకొచ్చారు.

చైనా ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

- 38మంది మృతి

బీజింగ్ : సెంట్రల్ చైనాలోని ఫ్యాక్టరీలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 38మంది మరణించారని ప్రభుత్వ మీడియా మంగళవారం తెలిపింది. కార్మికులు భద్రతా ప్రమాణాలు ఉల్లంఘించి వెల్డింగ్ చేయడమే ఇందుకు కారణమని అధికారులు పేర్కొంటున్నారు. హెనన్ ప్రావిన్స్‌లోని అనయంగ్ నగరంలోని ఒక ప్లాంట్‌లో సోమవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది. రెండు అగ్నిమాపక శకటాలు దాదాపు ఆరు గంటల పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చాయి.గాయపడిన ఇద్దరిని వెంటనే ఆస్పత్రికి తరలించారు.

5 బ్యాక్టీరియాలతో 6.8 లక్షల మరణాలు

- దేశంలో మరణాలపై లాన్సెట్ అధ్యయనం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఐదు ప్రాణాంతక బ్యాక్టీరియాల వల్ల 2019లో 6.8 లక్షల మరణాలు దేశంలో సంభవించాయని లాన్సెట్ అధ్యయనం స్పష్టం చేసింది. ఎస్చెరిచియా కోలి, స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, క్లెబ్సియెల్లా న్యుమోనియా, స్టెఫిలోకాకస్ ఆరియస్, అసినెటోబాక్టర్ బామానీల వల్లే ఈ మరణాలు సంభవించాయి. ఇ.కోలి వల్ల దేశంలో 1.6 లక్షల మంది మరణించగా, ప్రపంచవ్యాప్తంగానూ ఎక్కువ మరణాలకు ఈ ఇన్ఫెక్షన్ ప్రధాన కారణమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 77 లక్షల మరణాలకు 11 ఇన్ఫెక్షియస్ సిండ్రోమ్‌లలోని 33 బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు (రెసిస్టెంట్, యాంటీమైక్రోబయాల్స్‌కు గురయ్యేవి రెండూ) కారణమని తెలిపింది. ఈ పరిశోధనలో 11,361 ప్రాంతాల్లో 343 మిలియన్ల ప్రజల డేటాను సేకరించామని తెలిపింది. ఈ అధ్యయనంలో అంచనా వేసిన 11 ఇన్ఫెక్షియస్ సిండ్రోమ్‌లలో 2019లో ఇన్ఫెక్షన్ సంబంధిత మరణాలు 13.7 మిలియన్లు ఉండగా, అందులో 7.7 మిలియన్ల మరణాలు 33 బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌లకు సంభవించినట్లు తెలిపింది. ఎస్చెరిచియా కోలి, స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, క్లెబ్సియెల్లా న్యుమోనియా, స్టెఫిలోకాకస్ ఆరియస్, సూడోమోనాస్ ఎరుగినోసా అనే ఐదు ప్రధాన వ్యాధి కారక బ్యాక్టీరియాల వల్ల 54.9 శాతం మరణాలు సంభవించాయి. సబ్-సహారా ఆఫ్రికా సూపర్-రీజియన్ బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లతో అత్యధిక వయస్సు మరణాల రేటు (ప్రతి 1,00,000 మందికి 230 మరణాలు) ఉంది. ఎస్.ఆరియస్ బ్యాక్టీరియా ప్రపంచవ్యాప్తంగా 135 దేశాల్లో 15 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో మరణాలకు ప్రధాన కారణంగా ఉంది. ఎస్. న్యుమోనియా బ్యాక్టీరియా ఐదేళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలలో అత్యధిక మరణాలకు కారణంగా ఉంది.

టెన్త్ పేపర్ లీక్ కేసు 25కి విచారణ వాయిదా

ప్రజాశక్తి, అమరావతి

టెన్త్ పరీక్ష పేపర్ల లీకేజీ కేసులో మేజిస్ట్రేట్ కోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులను చిత్తూరు సెషన్స్ కోర్టు రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ నారాయణ విద్యా సంస్థల అధినేత, మాజీ మంత్రి పొంగూరు నారాయణ వేసిన రిట్‌పై విచారణ ఈ నెల 25కు వాయిదా పడింది. కాగా ముందుగా ఈ రిట్ పిటిషన్‌పై హైకోర్టు రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పింది. సెషన్స్ కోర్టు ఉత్తర్వులపై క్వాష్ పిటిషన్ దాఖలుకు ఆస్కారం లేదని, రివిజన్ పిటిషన్ వేయాలని రిజిస్ట్రీ చెప్పి పిటిషన్‌కు నెంబర్ కేటాయించలేదు. ఈ అభ్యంతరాన్ని సవాల్ చేస్తూ నారాయణ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా వాదిస్తూ సీఆర్‌పీసీ సెక్షన్ 482 కింద క్వాష్ పిటిషన్ వేయవచ్చునని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును కూడా ఉదహరించారు. దీంతో రిజిస్ట్రీ అభ్యంతరాన్ని హైకోర్టు రద్దు చేసింది. నెంబర్ కేటాయించాలని రిజిస్ట్రీకి ఆదేశించింది.అన్ని ఆధారాలు చూశాకే మేజిస్ట్రేట్ కోర్టు నారాయణకు బెయిల్ ఇచ్చిందని సిద్ధార్థ లూత్రా వాదించారు. ఆ తాత్కాలిక ఉత్తర్వులపై పోలీసులు రివిజన్ పిటిషన్ వేసేందుకు వీల్లేదన్నారు. నారాయణ విద్యా సంస్థల చైర్మన్ పదవిని 2014లో వదులుకున్నారని తెలిపారు. పోలీసుల తరపున అదనప ఏజీ వాదిస్తారని, విచారణను వాయిదా వేయాలని పోలీసులు తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ దుష్యంత్‌రెడ్డి కోరారు.

25న తెల్తుంబ్డే బెయిల్ పిటిషన్ విచారణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

2018 భీమా కోరేగావ్ కేసులో దళిత హక్కుల కార్యకర్త ఆనంద్ తెల్తుంబ్డేకు బెయిల్ మంజూరును వ్యతిరేకిస్తూ ఎన్ఐఎ దాఖలు చేసిన అప్పీల్‌ను సుప్రీంకోర్టు విచారించనుంది. ఈ నెల 18న ముంబయి హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ అప్పీలును శుక్రవారం విచారించేందుకు సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం అంగీకరించింది. ఈ విషయాన్ని మంగళవారం ధర్మాసనం ముందు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ప్రస్తావించారు. ఆనంద్ తరపున సీనియర్ న్యాయవాది అపర్ణా భట్ వాదనలు వినిపించారు.

గూగుల్‌లో 10 వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన

వాషింగ్టన్ : ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం కొట్టచ్చినట్లు కనబడుతోంది. ఖర్చు తగ్గించుకునే పనిలో గూగుల్ 10 వేల మంది ఉద్యోగులను ఇంటికి పంపిచడానికి కసరత్తు చేస్తోందని సమాచారం వ్యయాలను తగ్గించుకోవాలంటూ ఇన్వెస్టర్ల ఒత్తిడి మేరకు ఉద్యోగుల తొలగింపు నిర్ణయం తీసుకుంటున్నట్లు టెక్ కంపెనీలన్నీ సాకుగా పేర్కొంటున్నాయి. గూగుల్ కూడా అదే వాదన వినిపిస్తోంది. ప్రస్తుత ఉద్యోగుల సంఖ్యలో దాదాపు 6 శాతం మందికి కోత పెట్టాలని గూగుల్ యోచిస్తోంది.

బకాయిలు చెల్లించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

సకాలంలో మంజూరు కాకపోవడతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం తీరు దుర్మార్గంగా ఉందని, రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందన్న ముఖ్యమంత్రి ఉద్యోగ, ఉపాధ్యాయులకు బకాయిలు ఎందుకు చెల్లించడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికలు ముందు అనేక హామీలు ఇచ్చిన వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక వాటి అమలులో చిత్త శుద్ధి కనబరచడం లేదని విమర్శించారు. చిత్తూరు కలెక్టరేట్ ఎదుట ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ కొత్త పిఆర్‌సిని జనవరి నుండి అమలు చేసినా ఇంతవరకూ అందుకు సంబంధించిన బకాయిలు కూడా చెల్లించలేదన్నారు. గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన రూ.1826 కోట్లు పెండింగ్ బకాయిలను ఈ నెల 30వ తేదీలోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు, ప్రజలకు మధ్య అగాధాన్ని సృష్టించే ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్ ధర్నాను పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో ఒక ఉపాధ్యాయుడు శీర్షాసనం వేసి వినూత్నరీతిలో నిరసన తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ వద్ద ధర్నాలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, సిఐటియు రాష్ట్ర నాయకుడు జి.ఓబులు పాల్గొని ప్రసంగించారు. శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద ధర్నా శిబిరాన్ని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తంనాయుడు ప్రారంభించి ప్రసంగించారు.కలెక్టరేట్ ప్రాంగణంలోని డిఇఒ కార్యాలయంలో డిఇఒకు వినతిపత్రం అందజేశారు.. విశాఖ నగరంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద, కడప, కర్నూలు, అనంతపురం, విజయనగరం కలెక్టరేట్ల వద్ద ధర్నా నిర్వహించారు.

బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 102 క్రింద)
శ్రీమతి తాడిశెట్టి వెంకటరమణ యొక్క క్రెడిటార్‌లకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా **నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి** వారు ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ కోడ్ యొక్క సెక్షన్ 95 క్రింద దివాలా తీర్మాన ప్రక్రియ విషయంలో M/s.**ఎతినిక్ టుబాకో ఇండియా లిమిటెడ్** యొక్క వ్యక్తిగత హామీ పొడిగించుట కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే** దాఖలు చేయబడిన ఐబిసి లోని సెక్షన్ 95 క్రింద ఉత్తర్వు **CP (IB) No. 69/95/AMR/2022** ప్రకారం **గుంటూరులో నివాసం** ఉంటున్న **శ్రీమతి తాడిశెట్టి వెంకటరమణ** పై దివాలా తీర్మాన ప్రక్రియ ప్రారంభించుటకు **16.11.2022** తేదీన ఉత్తర్వు జారీచేయడమైనది.

శ్రీమతి తాడిశెట్టి వెంకటరమణ యొక్క క్రెడిటార్లను **14-12-2022**న లేదా ఆలోగా తగిన రుజువుతో వారి క్లైములను దాఖలు చేయవలసిందిగా తీర్మాన నిపుణులు కోరుచున్నారు. **చిరునామా: ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్ హైదరాబాద్-500033, తెలంగాణ.**

క్రెడిటార్‌లు స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా వారి క్లైములను దాఖలు చేయవచ్చును.

వ.నెం.	వ్యక్తిగత హామీదారు వివరములు	
1.	వ్యక్తిగత హామీదారు పేరు	తాడిశెట్టి వెంకటరమణ
2.	వ్యక్తిగత హామీదారు యొక్క చిరునామా	7-7-51, 7వ లైను, కాకుమానువారితోట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
3.	దివాలా ప్రారంభ తేది	16-11-2022
4.	దివాలా తీర్మాన ప్రక్రియ ముగింపుకు అంచనా తేది	15-05-2023
5.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	14-12-2022
	తీర్మాన నిపుణుల వివరములు:	
6.	తీర్మాన నిపుణులుగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి Reg. No: IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728
7.	బోర్డు వద్ద నమోదైన తీర్మాణ నిపుణుని యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం-ఎ807, మహీంద్రా ఆశ్విత, హఫీజ్‌పేట రోడ్డు, కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500085. E-Mail: kurapatichowdary55@gmail.com
8.	తీర్మాన నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్ హైదరాబాద్-500033. తెలంగాణ. E-Mail: pg.ethnictobacco@gmail.com

గమనిక: తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలు చేసిన యెడల, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 లేదా ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమానా విధించబడును.

తేది : 23-11-2022 కూరపాటి శింగరయ్య చౌదరి, తీర్మాన నిపుణులు
ప్రదేశం : హైదరాబాద్ Reg. No: IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిసుల బిజినెస్ పార్కు, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచి చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూలు 9(1) ప్రకారం)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద
స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు/లేదా సహ-రుణగ్రహీతకు, లేదా వారి చట్టబద్ధ వారసులు/ప్రతినిధులకు (రుణగ్రహీతలు)కు ప్రత్యేకించి ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)**కు తాకట్టుపెట్టబడినది, టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినవి, వాటిని దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే"** ప్రాతిపదికన **13.12.2022**న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకం యొక్క ఏవేని వాయిదా/కొనసాగకపోవుట యొక్క కారణంలో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని సదరు **13.12.2022**న **మ.2.00గం.లకు ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు యొక్క డిమాండ్ డ్రాఫ్టు కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను బ్రాంచి చిరునామా: **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,** డోర్ నం.54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గలేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద **12.12.2022**న లేదా ముందుగా సా.5.00గం.లలోగా అధీకృత అధికారికి దాఖలుచేయవలెను.

ఇందు దిగువ వివరించిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అది అక్కడనే"పై సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి విక్రయించబడుతుంది.

క్ర. సం.	రుణ ఖాతా నం. & బ్రాంచి	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు
2	10150556	2. శ్రీ అచ్చారావు కుర్ర (రుణగ్రహీత) శ్రీమతి కుర్ర హేమలత, శ్రీ రాజు కొరివి (సహ-రుణగ్రహీతలు)	Rs.57,10,595/- & 02.06.2021	Rs. 59,90,000/- (రూపాయలు యాభై తొమ్మిది లక్షల తొంబై వేలు మాత్రమే)	Rs. 5,99,000/- (రూపాయలు ఐదు లక్షల తొంబై తొమ్మిది వేలు మాత్రమే)

స్థిరాస్తి వివరణ: గుంటూరు జిల్లా, కొరిటిపాడు సబ్-డిస్ట్రిక్ట్, గోరంట్ల గ్రామ పంచాయతి, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధులు, గోరంట్ల గ్రామం, 505చ.గ.ల ఖాళీ నివాసిత సైటు, డోర్ నం.376/5. సరిహద్దులు: **తూర్పు:** బి. కోటేశ్వర రావు ఆస్తి-69.4అ.లు, **దక్షిణం:** రోడ్-73.3అ.లు, **పడమర:** డి. కోటయ్య ఆస్తి-69.0అ.లు, **ఉత్తరం:** కె. లక్ష్మమ్మ ఆస్తి-65.0అ.లు, **505చ.గ.లు లేదా 422.23చ.మీ.ల ఖాళీ నివాసిత సైటు యొక్క అనుబంధం** ఈ సరిహద్దుల్లో: **గమనిక: డిఆర్‌టి విశాఖపట్నం సమక్షంలో టిసిహెచ్ఎఫ్ఎల్ పై రుణగ్రహీతచే దాఖలుచేయబడిన ఎస్ఎ నం.60/2022.**

వేలం వద్ద స్వయంగా వారి బిడ్స్‌ను సమర్పించవలసిందిగా ప్రజలందరినీ కోరబడుచున్నది. రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ఇందుమూలంగా చివరి అవకాశం ఇవ్వడమేమనగా, ఈ ప్రకటన ప్రచురించిన **15 రోజుల్లో**గా తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లింగలరు విఫలం చెందిన ఏదైతే, షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడుతుంది. వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖరుతోసహా)తో, పై చెప్పినట్లుగా బకాయి మొత్తాలు చెల్లించబడినట్లైతే వేలం తేదీకి ముందు చెల్లించినట్లుగా అట్టి సెక్యూర్డ్ డెట్స్, వడ్డీ& ఖర్చులు వంటి మొత్తాలను చెల్లించిన రుజువును అధీకృత అధికారి సంతృప్తిచెందిన ఇ-వేలం నిలిపివేయబడుతుంది.

అమ్మకంతో సంబంధించిన ఏదేని అధికారి లేదా ఇతర వ్యక్తి ఏ డ్యూటీని కలిగిలేరు, అయితే నేరుగా లేదా పరోక్షంగా బిడ్ కొరకు, సేకరించిన లేదా ఏవేని వడ్డీ సేకరణలో స్థిరాస్తి విక్రయించబడుతుంది.

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2022లో సిఫారసుచేసిన షరతుల ప్రాతిపదికన మరియు దిగువ తదుపరి షరతులు పాటించుట ద్వారా విక్రయం ఉంటుంది.

గమనిక: ఆస్తుల ఇ-వేలం అనునది ప్రతి సారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో 13.12.2022న మ.2.00గం.ల నుండి మ.3.00గం.ల మధ్య పోర్టల్ https://www.bankeactions.com **ద్వారా నిర్వహించబడుతుంది.**

నియమాలు& షరతులు:

1. ఇందు దిగువ షెడ్యూలులో సూచించిన వివరాలు క్రింది సంతకందారుకు తెలిసినంతవరకు చూపబడినవి, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులు లేదా ఒప్పులకు క్రింది సంతకందారు జవాబుదారుడు కారు. బిడ్ మొత్తాలు, బిడ్డరు అగుట, స్థిరాస్తికి ఏవేని ఉత్పన్నమైన ఏవేని వివాదాల సందర్భంలో, అధీకృత అధికారి నిర్ణయం మేరకు వేలంకు వేయబడుతుంది.
2. స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు.
3. బిడ్ పెంపుదల మొత్తాలు: **రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే)**
4. ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్ అన్నీ బ్రాంచీ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున డిమాండ్ డ్రాఫ్టు రూపంలో పై పేర్కొన్న ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చివేయబడుతుంది. ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుల కొరకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించవచ్చును.
5. బిడ్ చట్టబద్ధంగా అర్హత పొందిన అతని/ఆమె ఎప్పటికీ సమకూర్చబడిన గెలుపొందిన బిడ్డరుదారుగా గరిష్ట బిడ్డరుదారు ప్రకటించబడుదురు మరియు రిజర్వు ధరకు తక్కువగా బిడ్ మొత్తం ఉండకూడదని దయచేసి గమనించండి. స్పష్టంగా కనిపించిన ఆఫర్ ధరను గరిష్ట బిడ్‌గా అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఉంటుంది.
6. రికార్డు కారణాల కొరకు, అమ్మకం నిలిపివేయు/కొనసాగించకపోవుట అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఉంటుంది.
7. స్థిరాస్తిని పరిశీలించుట **ముందస్తు అనుమతితో 05.12.2022న ఉ.11గం.ల నుండి సా.5.00గం.ల మధ్య చేపట్టవచ్చును.**
8. గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడిన వెంటనే వారు అట్టి ప్రకటన వెంటనే, కొనుగోలుచేసిన మొత్తం/బిడ్ మొత్తాలలో ధరావత్తు మొత్తాలతో కలిపి 25%ను అధీకృత అధికారికి 24గం.ల్లోగా డిపాజిట్‌చేయవలెను, అట్టి డిపాజిట్‌చేయుటలో డిఫాల్టిచెందిన, ఆస్తిని తిరిగి తాజా వేలం/అమ్మకానికి పెట్టబడుతుంది.
9. పై పేర్కొన్నట్లుగా ముందస్తు డిపాజిట్‌చేసిన, మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదం తేది నుండి 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన వారిచే చెల్లించవలసి ఉంటుంది. 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవు దినమేర్పడినచో, 15వ రోజుకు మరుసటి మొదటి దినముగా భావించవలెను.
10. పై పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన విషయంలో, ఆస్తి తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకంకు పెట్టబడుతుంది. ధరావత్తుతో పాటు డిపాజిట్ **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** చేత జప్తుచేయబడుతుంది మరియు డిఫాల్టిచెందినచో, ఆస్తికి సంబంధించిన అన్ని క్లెయిలు పోగొట్టుకుంటారు.
11. ఆస్తికి చెందిన **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కి తెలిసిన ఏవేని రుణభారాలు వివరాలు: నిల్, క్లెయింలు ఏవేని ఆస్తికి ఫార్వర్డ్‌చేయబడుతుంది మరియు దీని నేచర్& వాల్యూ పైగల ఏవేని ఇతర తెలిసిన వివరాలు: నిల్. ఆసక్తిగల బిడ్డరుదారు ఆస్తి పన్ను, విద్యుత్ చార్జీలు మొ॥చట్టబద్ధ బకాయిలతోసహా ఆస్తిపై రుణభారాలకు సంబంధించిన సందేహాలను వారి స్వంత విచారణల ద్వారా తెలుసుకోవలెను.
12. **ఏవేని ఇతర వివరాలు కొరకు లేదా ఇ-వేలం పై ఆన్‌లైన్ శిక్షణ విధానం కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు సంప్రదించండి: సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ 4క్లోజర్, బ్లాక్ నం.605ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038 దీని కొ-ఆర్డినేటర్స్ శ్రీ యు.సుబ్బారావు, మొబైల్ నం.8142000061. ఇ-మెయిల్ ఐడి:**subbarao@bankeauctions.in **మనిష్ బన్సల్, ఇమెయిల్ ఐడి:** manish.bansal@tatacapital.com **అధీకృత అధికారి మొబైల్ నం.8588983696. దయచేసి మీ సందేహాలను వాట్సప్ నంబరు 9999078669 పై సంప్రదించవచ్చును.**
13. గరిష్ట బిడ్ మొత్తాలుగా ప్రకటించిన తరువాత గరిష్ట బిడ్డరుదారుచేత వర్తించబడు 1%లో టిడిఎస్ చెల్లించవలసి ఉంటుంది. ఓనర్/రుణగ్రహీతల పాన్‌లో గరిష్ట బిడ్డరుదారుచే డిపాజిట్‌చేయ అవసరం ఉంటుంది మరియు మా కంపెనీకి చాలాను దాఖలుచేయవలెను.
14. పై వివరాల కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ https:bit.ly/3AwgFmsలో ఇవ్వబడిన దిగువ లింకును దయచేసి పరిశీలించండి. **దయచేసి గమనించండి:** ఈ ఆస్తి అమ్మకం/వేలం కొరకు పేర్కొన్న యాక్షనింగ్ పార్టనర్ నుండి టిసిహెచ్ఎఫ్ఎల్ ఏదేని బ్రోకర్/ఏజెంట్‌ను నియోగించలేదు. ఆసక్తిగల పార్టీలు క్రింది సంతకందారున్ని లేదా అధీకృత అధికారిని ఈ విషయంలో ఏవేని సందేహాల కొరకు సంప్రదించవచ్చును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ సం/- అధీకృత అధికారి,
తేది: 23.11.2022 టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
బ్రాంచి ఆఫీస్ యాక్సిస్ బ్యాంక్ లి., డోర్ నెం.40-1-55, వివిఆర్ స్క్వేర్, 3వ అంతస్తు, ఎం.జి.రోడ్డు, కలానగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010
డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క 13(2) క్రింద)

ఇందుమూలంగా **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకు పూర్వము యు.టి.ఐ బ్యాంక్ లిమిటెడ్ గా తెలిసిన)** యొక్క అధీకృత అధికారి వారి రిజిష్టర్డ్ కార్యాలయము : "త్రిసూల్", సామర్తేశ్వర్ గుడి ఎదురుగా, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006, ఇతర ప్రదేశములలో ఉన్న బ్రాంచీలు నందు గల **బ్రాంచి ఆఫీస్ యాక్సిస్ బ్యాంక్ లి., డోర్ నెం.40-1-55, వివిఆర్ స్క్వేర్, 3వ అంతస్తు, ఎం.జి.రోడ్డు, కళానగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010 మరియు కార్పొరేట్ ఆఫీస్ బొంబాయి డైయింగ్ మిల్స్ కాంపౌండ్, పాండురంగ్ బుద్కర్ మార్గ్, వొర్లి, ముంబాయి-400025** సెక్యూర్డ్ క్రెడిటార్ వారి యొక్క పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు జారీ చేయడమైనది.

క్ర.సం.	అప్లికెంట్ / కో-అప్లికెంట్ / హామీదారుల యొక్క పేర్లు మరియు ఖాతా నెంబర్లు	ఋణం రూ.లలో	స్థిరాస్తుల వివరములు
1)	**1) శ్రీమతి కాపవరపు సుధారాణి, భర్త. కాపవరపు నారాయణ రావు,** ఇ.నెం.4-162, పెద్ద మసీదు సెంటర్, ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521165. **మరియు : శ్రీమతి కాపవరపు సుధారాణి, భర్త. కాపవరపు నారాయణ రావు,** ఇ.నెం.3/55-1, బుర్రవారి వీధి, ఇనగుడూరుపేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521001. **మరియు : శ్రీమతి కాపవరపు సుధారాణి (ప్రొప్రయిటర్),** C/o. శ్రీ షిరిడీ సాయిబాబా ఏజెన్సీస్, పెద్ద మసీదు సెంటర్, ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521165. **2) శ్రీ కాపవరపు నారాయణ రావు, తండ్రి. కామవరపు సుబ్బారావు,** ఇ.నెం.4-162, పెద్ద మసీదు సెంటర్, ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521165. **మరియు : శ్రీ కాపవరపు నారాయణ రావు, తండ్రి. కామవరపు సుబ్బారావు,** ఇ.నెం.3/55-1, బుర్రవారి వీధి, ఇనగుడూరుపేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521001. **లోన్ నెం. : PHR006902937560** **ఎన్.పి.ఎ తేది : 08.06.2022 డిమాండ్ నోటీసు తేది : 23.08.2022**	**తేది.12.08.2022** నుండి తదుపరి వడ్డీతో (ఈ మొత్తం వడ్డీ సహా ప్లస్ **11.08.2022** వరకు జరిమానా ఛార్జీలు) ఒప్పందం యొక్క ముగింపు మీద మొత్తం కలిగిన బకాయిలు **తేది.11.08.2022 నాటికి రూ.4,41,582/- (అక్షరాల నాలుగు లక్షల నలభై ఒక్క వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే)**	<u>షెడ్యూలు :</u> కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రేషన్, ఉయ్యూరు పంచాయితీ పరిధిలోని, ఉయ్యూరు గ్రామం వద్ద గల ఆర్.ఎస్.నెం.605/1, డోర్ నెం.10-93/2 లోని 128.00 చ॥గ॥లు లేదా 107.00 చ॥మీ॥లు విస్తీర్ణంలోని మొత్తం భూమి మరియు ఇందులో నిర్మించిన ఆర్.సి.సి. ఇల్లు యొక్క ఆస్తి **హద్దులు : తూర్పు :** పంచాయితీ బజార్ 33.0 అ॥లు, **దక్షిణం :** పంచాయితీ బజార్ 35.0 అ॥లు, **పడమర :** రఫీవుల్లా బైగ్ గారికి చెందిన ఆస్తి - 33.0 అ॥లు,, **ఉత్తరం :** అబ్దుల్ సుభాని గారికి చెందిన ఆస్తి 35.0 అ॥లు.
2)	**1) శ్రీ నాగరాజు వెలగ, తండ్రి. వెంకట రావు వెలగ,** డోర్ నెం. 10-3-761/47, జిమ్ రోడ్డు, వియనగర్ కాలనీ, జిమ్ సెంటర్ దగ్గర, మెహిదీపట్నం, హైదరాబాద్, తెలంగాణ-500057. **మరియు : శ్రీ నాగరాజు వెలగ, తండ్రి. వెంకట రావు వెలగ,** డోర్ నెం.4-19, ఓసి-కాలనీ, మొగులూరు, కంచికచర్ల, బొడ్డురాయి దగ్గర, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521180. **మరియు : శ్రీ నాగరాజు వెలగ,** C/o. కేప్ జెమిని టెక్నాలజీ సర్వీసెస్, గచ్చిబౌలి, డిలైట్ సాఫ్ట్‌వేర్ ఆఫీస్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500032. **2) శ్రీ వెంకట రావు వెలగ, తండ్రి. గోపయ్య వెలగ,** డోర్ నెం.4-19, ఓసి-కాలనీ, మొగులూరు, కంచికచర్ల, బొడ్డురాయి దగ్గర, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521180. **లోన్ నెం. : PHR006905553495** **ఎన్.పి.ఎ తేది : 08.06.2022 డిమాండ్ నోటీసు తేది : 12.08.2022**	**తేది.12.09.2022** నుండి తదుపరి వడ్డీతో (ఈ మొత్తం వడ్డీ సహా ప్లస్ **11.09.2022** వరకు జరిమానా ఛార్జీలు) ఒప్పందం యొక్క ముగింపు మీద మొత్తం కలిగిన బకాయిలు **తేది.11.09.2022 నాటికి రూ.12,60,177/- (అక్షరాల పన్నెండు లక్షల అరవై వేల నూట డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే)**	<u>షెడ్యూలు-ఎ :</u> కృష్ణా జిల్లా, కంచికచర్ల సబ్ రిజిస్ట్రేషన్, కంచికచర్ల గ్రామం ఏరియా, కంచికచర్ల గ్రామం, ఆర్.ఎస్.నెం.452/2 లోని మొత్తం భూమి విస్తీర్ణం 580.80 చ॥గ॥లు లేదా 485.62 చ॥మీ॥లు విస్తీర్ణం గల ఆస్తి. **హద్దులు : తూర్పు :** బజార్, **దక్షిణం :** గోగినేని రెసిడెన్సీ వారికి చెందిన ఆస్తి, **పడమర :** బజార్, **ఉత్తరం :** వేమ జనార్ధన గారికి చెందిన ఆస్తి. <u>షెడ్యూలు-బి :</u> పైన తెలిపిన షెడ్యూలు-ఎ లో నందు 41.40 చ॥గ॥లు లేదా 34.61 చ॥మీ॥లు విస్తీర్ణం గల అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల భూమి మరియు ఇందులో నిర్మించబడిన భవనం "ద్వారకామయి రెసిడెన్సీ" నందు 817 చ॥అ॥లు విస్తీర్ణంలోని మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.టిఎఫ్-2 తో ఉన్న మరియు 130 చ॥అ॥లు కామన్ ఏరియా మరియు 80 చ॥అ॥లు కార్ పార్కింగ్ ఏరియాతో కలదు. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఫ్లాట్ నెం.టి.ఎఫ్-1, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.
3)	**1) శ్రీ సన్నిధి త్రినాథ్, తండ్రి. సన్నిధి సోమ శేఖర్,** డోర్ నెం.10-17-4, 3వ అంతస్తు, గుంటూరు వారి లైన్, బ్రాహ్మణ వీధి, మల్లిఖార్జున పేట, కెనరా బ్యాంక్ దగ్గర, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520001. **మరియు : శ్రీ సన్నిధి త్రినాథ్** (ప్రొప్రయిటర్), C/o. పిఎస్ఆర్ ఎంటర్‌ప్రైజెస్ కూలింగ్ సొల్యూషన్స్, డోర్ నెం.10-19-20, గుంటూరు వారి లైన్, బ్రాహిణ వీధి, మల్లిఖార్జునపేట, కెనరా బ్యాంక్ దగ్గర, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520001. **2) శ్రీమతి సన్నిధి పద్మావతి, భర్త. సన్నిధి సోమ శేఖర్,** డోర్ నెం. 10-17-4, 3వ అంతస్తు, గుంటూరు వారి లైన్, బ్రాహ్మణ వీధి, మల్లిఖార్జున పేట, కెనరా బ్యాంక్ దగ్గర, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్- 520001. **మరియు : శ్రీమతి సన్నిధి పద్మావతి, భర్త. సన్నిధి సోమ శేఖర్,** డోర్ నెం.10-19-20, గుంటూరు వారి లైన్, బ్రాహిణ వీధి, మల్లిఖార్జునపేట, కెనరా బ్యాంక్ దగ్గర, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520001. **లోన్ నెం. : PHR006905466727** **ఎన్.పి.ఎ తేది : 18.06.2022 డిమాండ్ నోటీసు తేది : 12.08.2022**	**తేది.12.08.2022** నుండి తదుపరి వడ్డీతో (ఈ మొత్తం వడ్డీ సహా ప్లస్ **11.08.2022** వరకు జరిమానా ఛార్జీలు) ఒప్పందం యొక్క ముగింపు మీద మొత్తం కలిగిన బకాయిలు **తేది.11.08.2022 నాటికి రూ.44,72,045/- (అక్షరాల నలభై నాలుగు లక్షల డెబ్బై రెండు వేల నలభై ఐదు రూపాయలు మాత్రమే)**	<u>షెడ్యూలు-ఎ :</u> కృష్ణా జిల్లా, విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ జిల్లా, విజయవాడ తూర్పు, గునదల రిజిస్ట్రార్ అధికార పరిధిలోని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, కామినేని నగర్, గుణదల వద్ద గల మున్సిపల్ వార్డు నెం.32/2, డోర్ నెం.48-16-11/బి, ఫ్లాట్ నెంబె.33 & 134, ఆర్.ఎస్.నెం.367/5, 376 లోని 474.00 చ॥గ॥లు లేదా 396.252.62 చ॥మీ॥లు విస్తీంతో గల మొత్తం భూమితో పాటు ఆర్.సి.సి. నివాసయోగ్యమైన అపార్ట్‌మెంట్ కలదు. **హద్దులు : తూర్పు :** 33 అ॥ల వెడల్పు మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు 82.0 అ॥లు, **దక్షిణం :** 33 అ॥ల వెడల్పు మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు 52.0 అ॥లు, **పడమర :** గాంధీ రెసిడెన్సీ యొక్క ఆస్తి 82.0 అ॥లు, **ఉత్తరం :** నల్లూరు ద్వారా కొనుగోలు చేసిన ఇతరుల యొక్క ఆస్తి 82.0 అ॥లు. <u>షెడ్యూలు-బి :</u> పైన తెలిపిన షెడ్యూల్-ఎ నందు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల 40.00 చ॥గ॥లు లేదా 33.445 చ॥మీ॥లు విస్తీర్ణం గల భూమి మరియు నిర్మించిన భవనం 'గాంధీ హోమ్స్" నందు క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.101, 1185 చ॥అ॥లు కామన్ ఏరియాతో కలిపి మరియు 100 చ॥అ॥లు కార్ పార్కింగ్ ఏరియాతో కలదు. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** దారి, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై.

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) నియమాల ప్రకారం పైన తెలిపిన వ్యక్తులు తదుపరి వడ్డీలు మరియు ఇతర ఖర్చులను తిరిగి చెల్లించడంలో విఫలం చెందియున్నారు. **SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు ఇతర చట్టాల ప్రకారం బ్యాంకు వారు ఈ నోటీసు జారీ చేసిన 60 రోజులలోగా అధీనంలోకి తీసుకోబడుతుంది. ఈ నోటీసు బ్యాంకు వారికి ఎటువంటి పక్షపాతం లేకుండా మొదలుపెట్టే ఇతర చర్యలు మరియు న్యాయపరమైన విధానాలు ఉన్న చట్టాల ప్రకారం దీనిని చేయాల్సి ఉంది.

తేది : 22.11.2022 ప్రదేశము : విజయవాడ **సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

మీ కోసం

ఆమ్లెట్ పొంగినట్లు రావాలంటే, చిటికెడు పంచదార లేదా మొక్కజొన్న పిండి కలపాలి.

జీవన సౌరభం

గెలవకపోవడం ఓటమి కాదు. మళ్లీ ప్రయత్నించకపోవడమే ఓటమి.

చదువు విలువ



చరిత తొమ్మిదవ తరగతి చదువుతోంది. ప్రతి రోజూ అమ్మా నాన్నల దగ్గర గొడవ చేసి డబ్బులు తీసుకొని పాఠశాలకు వెళ్ళేది. తండ్రి సీతయ్య వ్యవసాయ కూలీ. రోజూ కూతురికి డబ్బులు ఇవ్వడం కష్టంగా అనిపించేది. పుస్తకాలు కొనాలి, పరీక్ష ఫీజు కట్టాలంటూ డబ్బులు తీసుకునేది. ఆ డబ్బులతో ఫ్రెండ్స్‌తో కలిసి దుబారా ఖర్చు చేస్తూ ఉండేది.

చరిత పాఠశాల బయట ఓ మర్రి చెట్టు కింద 70 ఏళ్ల వృద్ధుడు పొద్దస్తమానం పుస్తకాలు చదువుతూనే ఉండేవాడు. సాయంత్రం కాగానే పిల్లలకు పాఠాలు చెప్పేవాడు. ఇది గమనించిన చరిత ఒకరోజు పాఠశాలకు వెళ్తూ ఆ వృద్ధుడు దగ్గర ఆగింది. 'తాతా.. ఈ వయసులో కూడా మీరు పుస్తకాలు చదువుతారు ఎందుకు?' అని అడిగింది.

అమ్మా! నేను నీ వయసులో ఉన్నప్పుడు చదువు విలువ తెలియక చదువును నిర్లక్ష్యం చేశాను. స్నేహితులతో కలిసి పొలాల వెంట తిరిగాను. పెద్దయ్యాక ఊర్లోనే కూలీనాలీ చేసుకుంటూ బతికాను. కష్టాలు పడి నా పిల్లలను చదివించాను. వాళ్ళు జీవితంలో స్థిరపడ్డారు. చదువ విలువ తెలుసొచ్చింది. అందుకే ఇప్పుడు చదువుతున్నా. అర్థం చేసుకున్న విషయాలను పిల్లలకు బోధిస్తున్నా.' అన్నాడు.

తన తప్పును తెలుసుకున్న చరిత ఆ రోజు నుంచి తండ్రిని డబ్బులు అడగడం మానేసింది. ప్రతి రోజూ పాఠశాలకు వెళ్లి బాగా చదువుకుంది. కూతురిలో వచ్చిన మార్పుకు సీతయ్య చాలా సంతోషించారు.

- ఖర్జూరపు సరిత , 9వ తరగతి,
మేళ్ళచెరువు,సూర్యాపేట,
63053 93291.



తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఆరు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.

నేను గీసిన బొమ్మ

- సి. భవాని, టెక్ జూనియర్ కళాశాల, తాడిపత్రి.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

చూపులేకపోయినా వైద్యం అందిస్తూ ...

సమాజంలో మహిళలు రకరకాల రూపాల్లో హింసను ఎదుర్కొంటున్నారు. అలాంటి పరిస్థితులను ఎదుర్కొని జీవించడమే గొప్ప ధైర్యం. కోల్పోయిన జీవితాన్ని తిరిగి పొందడం అనేది మరింత సాహసం. డాక్టర్ మహాలక్ష్మి ఈ కోవకే చెందుతారు. వైద్యం అందిస్తున్న ఆమెపై జరిగిన యాసిడ్ దాడి మానసికంగా కుంగదీసింది. అయినా ఆత్మస్థైర్యంతో తిరిగి తన జీవితాన్ని నిర్మించుకోవడంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. చూపు లేదని నిరుత్సాహపడలేదు. వైద్యసేవలు అందిస్తూనే తనలాంటి బాధిత మహిళలకు అండగా నిలుస్తున్నారు.

కర్ణాటక, మైసూరుకు చెందిన మహాలక్ష్మి ఇరవై ఏళ్ల క్రితం డాక్టర్ పట్టా పుచ్చుకున్నారు. మంచి వైద్యురాలిగా పేరు తెచ్చుకోవాలన్న ఆశతో క్లినిక్ ప్రారంభించారు. శివబసవయ్య అనే వ్యక్తికి చెందిన భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. కొన్ని నెలలకు మరొక భవనానికి మహాలక్ష్మి ఆసుపత్రిని మార్చారు. తాను ఇచ్చిన అడ్వాన్స్ తిరిగి ఇవ్వమని శివ బసవయ్యను అడగ్గా... అతడు లెక్కచెయ్యలేదు. ఆమెను బెదిరించాడు. 'డబ్బులు ఇవ్వను... ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో' అంటూ దుర్భాషలాడాడు. దాంతో మహాలక్ష్మి పోలీసులను ఆశ్రయించింది. అది సహించలేక అతను, ఆమె ఒంటరిగా ఉన్న సమయం చూసి యాసిడ్ దాడి చేశాడు. దీన్ని ప్రత్యక్షంగా చూసిన వారు కోర్టులో సాక్ష్యం చెప్పేందుకు వెనకాడారు. అయినా మహాలక్ష్మి వెనకడుగు వేయలేదు. ఆధారాలు సేకరించి నిందితుడికి శిక్షపడేలా చేశారు. ఈ క్రమంలో ఆమె ఎన్నో అవమానాలూ ఎదుర్కొన్నారు. ఆమె కుటుంబం అడుగడుగునా ఆమెకు అండగా నిలబడింది. ఆ ధైర్యమే ఆమెను తిరిగి మనిషిని చేసింది.

బలవంతులు మాత్రమే సమాజంలో జీవించగలరు. బలహీనులు రోజూ చస్తూ బతుకుతారు అన్న మాటలు ఆమెను నిత్యం వెంటాడసాగాయి. మహాలక్ష్మి శారీరకంగా, మానసికంగా నిత్యం జీవన పోరాటం సాగించారు. దాడి జరిగిన రోజు ఆమె అనుభవించిన బాధ, రోదన జీవితంలో మరిచిపోలేనిది. మంచినీళ్ల కోసం పెట్టిన కేకలు హృదయ విదారకం. కనీసం హాస్పటల్‌కు తీసుకెళ్లేందుకు కూడా ఎవరూ ముందుకు రాలేదు. దూరంగా జనం ఉన్నా - అతను ఏం చేస్తాడోనన్న భయంతో ఆమె దగ్గరకు వచ్చే సాహసం చేయనీయలేదు.

యాసిడ్ వల్ల కళ్లు పోగొట్టుకున్న మహాలక్ష్మి ఇంటికే పరిమితమైంది. ఏడాది పాటు మంచం మీద ఉండిపోయారు. గాయాల నుంచి రక్తం కారుతూ, మంటలు వచ్చేవి. భరించలేక చాలారోజులు ఏడ్చారు. మానసికంగా కుంగిపోయారు. అదే సమయంలో ఆమె ఆలోచనల్లో పడ్డారు. తప్పు చేసిన వాడు బయట తిరుగుతున్నాడు.. ఏ తప్పు చేయని నేనెందుకు ఇంట్లోనే ఉండాలి? కళ్లు పోతే ఏం చేయలేమా? సాధించలేమా? అన్న ప్రశ్నలు ఆమెను ఇంట్లో ఉండనివ్వలేదు. అక్కలు, అమ్మ సహాయంతో బయటకు అడుగు వేశారు. దాడిచేసిన వ్యక్తిపై తిరిగి కేసు పెట్టారు. కానీ జిల్లా కోర్టులో ఆమెకు నిరాశ ఎదురైంది. శివబసవయ్య నిర్దోషిగా బయటకు వచ్చాడు. దాంతో మహాలక్ష్మి నిందితునికి శిక్ష పడాలంటూ, తనకు న్యాయం చేయమని తర్వాత కర్నాటక హైకోర్టును ఆశ్రయించారు. పదేళ్ల సుదీర్ఘ న్యాయ పోరాటం చేయగా హైకోర్టు ఆ వ్యక్తిని దోషిగా నిర్ధారించి, మూడేళ్ల జైలు శిక్ష విధించింది.

తిరిగి చదువుకుని ...

కళ్లులేని కారణంగా వైద్యవృత్తిలో రాణించటం కష్టం.. నోటి ద్వారా అయినా ప్రజలకు వైద్యం చేయాలనుకున్నారు. ఎంఎస్సీ సైకాలజీలో చేరి, డిగ్రీ సాధించారు. అయితే, కాలిపోయిన ఆమె శరీరాన్ని చూసి చాలామంది భయపడిన సందర్భాలు ఆమెను బాధపెట్టాయి. 50 శాతం కాలిపోయిన ముఖానికి శస్త్రచికిత్సలు చేయించుకోవడం మొదలు పెట్టారు. అప్పుడు కూడా ఎంతో బాధను భరించారు. మొఖం, రెండు చేతులకూ 10 ఏళ్ల పాటు నెలల వ్యవధిలో 25 సార్లు శస్త్రచికిత్సలు చేయించారు. సైకాలజిస్టుగా తనకు తాను మొదట పేషెంట్‌గా ఫీలయ్యారు. జరిగిన దాడి నుంచి బయటపడేలా మనోధైర్యం తెచ్చుకున్నారు. మహాలక్ష్మి పట్టుదల, ప్రతిభను ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో ఉద్యోగ అవకాశం కల్పించారు. దాంతో తన దగ్గరకు వస్తున్న మానసిక రోగులకు కౌన్సిలింగ్ చేస్తూ, శారీరక ఆరోగ్యంపై ఏవిధంగా దృష్టి సారించాలో వివరిస్తున్నారు. ప్రతిరోజూ 60 - 80 మంది రోగులు ఆమె దగ్గరకు వస్తూ ఉంటారు. ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నానన్న తృప్తితో తనకు జరిగిన అన్యాయాన్ని మర్చిపోతున్నారు. కోవిడ్ సమయంలోనూ పేషెంట్లకు కౌన్సిలింగ్ చేశారు. టీకాల పంపిణీలో ఊరూరా తిరుగుతూ క్యాంపెయన్‌లో పాల్గొన్నారు.

మహిళ సాధికారతకు కృషి

'మహిళలకు విద్య చాలా ముఖ్యం. నేను తిరిగి నిలబడ్డాను అంటే చదువుకోవడం వల్లే. ఆ సమయంలో నా కుటుంబం నాకు రక్షణగా నిలిచింది. వారి ఇచ్చిన ధైర్యంతోనే తిరిగి జీవితాన్ని ప్రారంభించా. మహిళలకు సమాజంలో ఎదురయ్యే దాడులు, వేధింపుల నుంచి బయటపడేందుకు బలమైన సహాయక వ్యవస్థను ప్రభుత్వాలు కల్పించాలి.' అంటారు మహాలక్ష్మి. ఇప్పుడామె ఎంతోమంది మహిళలకు ధైర్యవచనం. తన దగ్గరకు వస్తున్న మహిళల వ్యక్తిగత, గృహహింస విషయాలు తెలుసుకుని, వాటి నుంచి ఎలా బయటపడాలో చెబుతున్నారు. చదువుకోవాలనుకున్న వారికి సహాయం చేస్తున్నారు. యాసిడ్ దాడి బాధితులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారిలో స్ఫూర్తి నింపుతున్నారు. డాక్టర్ మహాలక్ష్మి ఎందరికో ప్రేరణగా నిలుస్తున్నారు.

సిట్ విచారణకు ఎందుకు హాజరుకాలేదు

- బిఎల్ సంతోష్‌ను ప్రశ్నించిన హైకోర్టు

ప్రజాశక్తి -హైదరాబాద్

ఎమ్మెల్యేల కొనుగోళ్ల ప్రయత్నాలు కేసు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) చేస్తున్న విచారణకు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ ఎందుకు హాజరుకాలేదని హైకోర్టు ప్రశ్నించింది. సిట్ దర్యాప్తునకు సహకరిస్తామని గత విచారణలో సంతోష్ తరపు న్యాయవాది కూడా చెప్పారని గుర్తు చేసింది. సిట్ అరెస్టు చేస్తుందనే భయాందోళనలు వ్యక్తం చేసిన నేపథ్యంలో అరెస్టు చేయరాదని అప్పుడే మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొన్నామని, అయినా, సిట్ దర్యాప్తునకు ఎందుకు హాజరుకాలేదని నిలదీసింది. సిట్ విచారణకు సంతోష్ హాజరుకావాలని సూచించింది. నిందితులు దాఖలు చేసిన రెండు వేర్వేరు స్పెషల్ లీవ్ పిటిషన్లను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టేసిందని రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ చెప్పారు. నిందితులు బెయిల్ పిటిషన్లు హైకోర్టులోనే దాఖలు చేసుకోవాలని చెప్పిందన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రతులను అందజేసిన తర్వాతే ఈ కేసులో ముందుకు వెళతామని చెప్పింది. రెండు ఎస్‌ఎల్‌పీల్లో సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రతుల పరిశీలన నిమిత్తం విచారణను బుధవారానికి వాయిదా వేసింది. మరోవైపు సిట్ దర్యాప్తు ఆపాలనీ, మొయినాబాద్ ఫాంహౌస్ కేసు సిబిఐకి ఇవ్వాలని జైల్లో ఉన్న ముగ్గురు నిందితులు మంగళవారం రిట్ దాఖలు చేశారు. రామచంద్రభారతి, నందకుమార్, సింహయాజీల తరపున ఒక న్యాయవాది ఈ పిటిషన్ వేశారు. దీనిని హైకోర్టు విచారణ చేయనుంది.

రెండో దశ రోజ్‌గార్ మేళా ప్రారంభించిన ప్రధాని

న్యూఢిల్లీ : రెండో దశ రోజ్‌గార్ మేళాను మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా సుమారు 45 ప్రదేశాల్లో 71 వేలకు పైగా నియామాక పత్రాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కొత్త ఉద్యోగాల అవకాశాలు నిరంతరం పెరుగుతున్నాయని చెప్పారు. ఈ అవకాశాలు యువతకు వారి సొంత నగరాలు, గ్రామాల్లోనే లభిస్తున్నాయని తెలిపారు. అక్టోబర్‌లో తొలి దశ రోజ్‌గార్ మేళాలో 75 వేలకు పైగా నియమాక పత్రాలను అందజేశారు.

సౌదీ అరేబియా ఆటగాళ్ల సంబరాలు

సౌదీ సంచలనం

అర్జెంటీనాపై 2-1 గోల్స్‌తో రికార్డు గెలుపు

ఫిఫా ప్రపంచకప్

దోహా: ఫిఫా ప్రపంచకప్-2022లో తొలి సంచలనం నమోదైంది. మంగళవారం జరిగిన గ్రూప్-సి లీగ్ మ్యాచ్‌లో సౌదీ అరేబియా జట్టు 2-1 గోల్స్ తేడాతో మాజీ ఛాంపియన్, టైటిల్ ఫేవరెట్ అర్జెంటీనాపై అనూహ్య విజయం సాధించింది. మ్యాచ్ ప్రారంభమైన తొలి 10 నిమిషాల్లోనే అర్జెంటీనా సీనియర్ ఆటగాడు లియోనెల్ మెస్సీ పెనాల్టీని గోల్‌గా మలచడంతో ఆ జట్టు 1-0 ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత ఇరుజట్లు గోల్ చేయడంలో విఫలమయ్యాయి. దీంతో ప్రథమార్థం ముగిసే సమయానికి అర్జెంటీనా 1-0 ఆధిక్యతలో నిలిచింది. రెండో అర్ధభాగం 48వ నిమిషంలో సలేహ్ అల్ షెహ్రి చేసిన గోల్‌తో సౌదీ అరేబియా 1-1తో స్కోరు సమం చేసింది. ఆ తర్వాత మరో ఐదు నిమిషాలకే సలేమ్ అల్ దవ్సారీ చేసిన గోల్‌తో సౌదీ అరేబియా ఆధిక్యంలోకి దూసుకుపోయింది. అయితే స్కోరును సమం చేసేందుకు అర్జెంటీనా ఆటగాళ్లు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. అర్జెంటీనా ఫార్వర్డ్ల దాడులను సౌదీ అరేబియా గోల్ కీపర్, డిఫెండర్లు సమర్థంగా అడ్డుకున్నారు. దాంతో మెస్సీ సేనకు భంగపాటు తప్పలేదు. ఫిఫా ర్యాంకింగ్స్‌లో అర్జెంటీనా 3వ స్థానంలో ఉండగా... సౌదీ అరేబియా 51వ ర్యాంక్‌లో ఉంది. దీంతో వరుసగా 36 మ్యాచ్‌ల్లో గెలిచి ప్రపంచకప్‌లో అడుగుపెట్టిన అర్జెంటీనా జైత్రయాత్రకు ఈ మ్యాచ్‌తో సౌదీ అడ్డుకట్ట వేసి రికార్డు నెలకొల్పింది.

అంతకుముందు జరిగిన గ్రూప్-ఏ లీగ్ మ్యాచ్‌లో అమెరికా-వేల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ 1-1గోల్స్‌తో డ్రా కాగా.. గ్రూప్-డిలో డెన్మార్క్-ట్యూనీషియా మ్యాచ్ 0-0తో డ్రా అయ్యాయి. సోమవారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో నెదర్లాండ్స్ జట్టు 2-0గోల్స్ తేడాతో సెనెగల్‌ను ఓడించింది. నెదర్లాండ్స్ 2గోల్స్‌ను మ్యాచ్ ముగియడానికి 10నిమిషాల ముందు చేయడం విశేషం. 84వ నిమిషంలో కోడే గక్పో 84వ ని.లో, 99వ నిమిషంలో గావీ క్లాసెన్ ఒక్కో గోల్ కొట్టారు. సెనెగల్ జట్టు 15సార్లు నెదర్లాండ్స్ గోల్‌పోస్ట్‌పై దాడులు చేసినా ఫలించలేదు.

ఫిఫా ప్రపంచకప్‌లో నేడు..

గ్రూప్-డి: ఫ్రాన్స్ x ఆస్ట్రియా(మ.12.30గం॥లకు)
గ్రూప్-ఎఫ్: మొరాకో x క్రొయేషియా(సా.3.30గం॥లకు)
గ్రూప్-ఇ: జర్మనీ x జపాన్(రా.6.30గం॥లకు)
స్పెయిన్ x కోస్టారికా(రా.9.30గం॥లకు)

ఎలక్టోరల్ బాండ్స్‌పై విచారణ 6కి వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎలక్టోరల్ బాండ్స్‌పై విచారణ డిసెంబర్ 6కి వాయిదా పడింది. రాష్ట్ర అసెంబ్లీలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఎన్నికలు జరగనున్న సంవత్సరాల్లో ఎలక్టోరల్ బాండ్ల విక్రయ కాల వ్యవధిని 15 రోజుల పాటు పొడిగిస్తూ ఇటీవల జారీ చేసిన నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ జయ ఠాకూర్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌తోపాటు కేసును కూడా విచారించేందుకు జస్టిస్ సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ జెబి పార్థీవాలాలతో కూడిన ధర్మాసనం మంగళవారం అంగీకరించింది. ఈ పథకానికి సంబంధించిన సవాలు ఇప్పటికే జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ బివి నాగరత్నతో కూడిన ధర్మాసనం ముందు పెండింగ్‌లో ఉంది. ఆ పిటిషన్‌తో పాటు ఈ పిటిషన్‌ను జత చేస్తామని, ఆపైనే నోటీసు జారీ చేస్తామని సిజెఐ చంద్రచూడ్ తెలిపారు.

భారత్, బ్రిటన్‌లతో స్వేచ్ఛా వాణిజ్యం

- ఆస్ట్రేలియా పార్లమెంట్ ఓకే

కాన్‌బెర్రా : భారత్, బ్రిటన్‌లతో ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఆస్ట్రేలియా పార్లమెంట్ మంగళవారం ధ్రువీకరించింది. దీంతో ఈ ఒప్పందాలను అమల్లోకి తీసుకురావాల్సిన బాధ్యత ఆయా భాగస్వామ్య దేశాలపైనే వుంది. సమస్యాత్మకంగా వున్న చైనా మార్కెట్ల నుంచి తన ఎగుమతులను భారత్, బ్రిటన్‌లకు మార్చాలంటే ఆస్ట్రేలియాకు ఈ ఒప్పందాలు చాలా కీలకం. యురోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ బయటకు వచ్చేసినందున బ్రిటన్ కొత్తగా ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను కుదుర్చుకోవాల్సిన అవసరం వుంది. సోమవారం ప్రతినిధుల సభ ఈ బిల్లులను వెంటనే ఆమోదించింది. మంగళవారం సెనెట్ ఆమోదముద్ర తెలియజేయడంతో చట్టాలుగా మారాయి. భారత్, బ్రిటన్ పార్లమెంట్లు ఇప్పటి వరకు వీటిని ధ్రువీకరించలేదు. ఆస్ట్రేలియా వాణిజ్య మంత్రి డాన్ ఫారెల్ మాట్లాడుతూ, నాణ్యత కలిగిన ఒప్పందం ద్వారా ద్వైపాక్షిక ఆర్థిక భాగస్వామ్యానికి కట్టుబడి వున్నట్లు భారత్ తెలిపిందన్నారు. భారత్‌తో సన్నిహిత ఆర్థిక సంబంధాలు ప్రభుత్వ వాణిజ్య వైవిధ్యీకరణ వ్యూహంలో కీలకమని ఫారెల్ వ్యాఖ్యానించారు. తమ అభివృద్ధిని పెంపొందించుకునేందుకు బ్రిటీష్ ఒప్పందం కూడా చాలా కీలకమని అన్నారు. ఆస్ట్రేలియా - బ్రిటన్ ఒప్పందం కింద 99శాతానికి పైగా ఆస్ట్రేలియా ఉత్పత్తులు పన్ను రహితంగా వుంటాయి.

సిరీస్ విజేత భారత్

ఆర్ష్‌దీప్, సిరాజ్‌కు నాలుగేసి వికెట్లు.. టైగా ముగిసిన మూడో టి20

నేపియర్: మూడు టి20ల సిరీస్‌ను టీమిండియా 1-0తో కైవసం చేసుకుంది. ఇరుజట్ల మధ్య మంగళవారం జరిగిన మూడో, చివరి టి20 టై అయ్యింది. వర్షం కారణంగా మ్యాచ్ నిలిచే సమయానికి టీమిండియా 9 ఓవర్లలో 4 వికెట్లకు 75 పరుగులు చేసింది. దీంతో డక్ వర్త్ లూయిస్ విధానం ప్రకారం ఇరుజట్ల స్కోర్లు కావడంతో మ్యాచ్ టై అయినట్టు రిఫరీ ప్రకటించారు. దీంతో మూడు టి20ల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం చేసుకుంది. తొలి మ్యాచ్ వర్షం కారణంగా పూర్తిగా రద్దుకాగా.. రెండో టి20లో టీమిండియా 65పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మంగళవారం జరిగిన మూడో టి20లో న్యూజిలాండ్ టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగి 19.4 ఓవర్లలో 160 పరుగులకు ఆలౌటైంది. కాన్వే 59, ఫిలిప్స్ 54 అర్ధసెంచరీలతో రాణించారు. సిరాజ్, ఆర్ష్‌దీప్ చెరో నాలుగు వికెట్లు పడగొట్టారు. టి20ల్లో ఇద్దరు భారత బౌలర్లు నాలుగేసి వికెట్లు తీయడం ఇదే ప్రథమం కాగా.. ఆర్ష్‌దీప్ సింగ్ తృటిలో హ్యాట్రిక్‌ను మిస్ చేసుకున్నాడు. 161 లక్ష్యంతో బరిలో దిగిన టీమిండియా 9 ఓవర్ల వద్ద వర్షం రావడంతో మ్యాచ్‌కు నిలిచిపోయింది. మ్యాచ్ నిలిచే సమయానికి టీమిండియా గెలుపు 66 బంతుల్లో 86 పరుగులు చేయాల్సి ఉంది. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (30 బ్యాటింగ్), దీపక్ హుడా (9బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఓపెనర్లు ఇషాన్ కిషన్ 10, రిషబ్ పంత్ 11, సూర్యకుమార్ 19, శ్రేయస్ 0 నిరాశపరిచారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సిరాజ్‌కు, సిరీస్ సూర్యకుమార్ యాదవ్‌కు లభించాయి.

స్కోర్‌బోర్డు(సంక్షిప్తంగా)

న్యూజిలాండ్ : 160ఆలౌట్, (కాన్వే 59, ఫిలిప్స్ 54, ఆర్ష్‌దీప్ 4/37, సిరాజ్ 4/17)
భారత్ : 75/4 (9 ఓవర్లలో)
(హార్దిక్ 30(నాటౌట్), సాంట్నర్ 1/5)

268కి పెరిగిన భూకంప మృతులు

జకార్తా : ఇండోనేషియాలోని జావా ద్వీపంలో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య 268కి చేరుకుంది. వేలాది మంది ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. అత్యధిక జనాభా కలిగిన జావా ద్వీపంలో భూకంపం సంభవించటం వల్ల మరణాల సంఖ్య భారీగా ఉందని తెలుస్తోంది. ఈ విపత్తులో ఇప్పటివరకు 268మంది ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు మంగళవారం వెల్లడించారు. భవన శిథిలాల కింద మరిన్ని మృతదేహాలను గుర్తించారు. మరో 300 మందికి పైగా తీవ్రంగా గాయపడగా.. 600 మందికి స్వల్ప గాయాలైనట్టు తెలిపారు. ఇంకా 151 మంది ఆచూకీ తెలియాల్సి ఉందని పేర్కొన్నారు. ఎక్కడికక్కడ రహదారులు తెగిపోవడం, విద్యుత్ లేకపోవడంతో సహాయక కార్యకర్తలు ముందుకు వెళ్ళలేకపోతున్నారు.

ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

ఇండోనేషియా భూకంప ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు, క్షతగాత్రుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఇండోనేషియాకు భారత్ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

సోలోమెన్ దీవుల్లోనూ..

సోలోమెన్ దీవుల్లో 7.3 పాయింట్ల తీవ్రతతో మంగళవారం భూకంపం సంభవించింది. ఈ విషయాన్ని అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. రాజధాని హోనైరికి ఆగ్నేయంగా సుమారు 56 కిలోమీటర్ల దూరంలో 13 కిలోమీటర్ల లోతును భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. ఈ భూకంపంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. సునామీ హెచ్చరికలు జారీ చేశారు.

అజాంఖాన్‌కు బెయిల్

బరేలి (ఉత్తరప్రదేశ్) : సమాజ్‌వాదీ పార్టీ సీనియర్ నాయకులు అజాం ఖాన్‌కు ఎంపి, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. 2019 విద్వేష ప్రసంగం కేసులో అజాంఖాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఈ జైలు శిక్షను సవాలు చేస్తూ సెషన్స్ కోర్టులో అజాంఖాన్ పిటీషన్ వేశారు. ఈ పిటిషన్‌పై సెషన్స్ కోర్టు విచారణ పూర్తి చేసే వరకూ అజాంఖాన్ బెయిల్‌పై బయట ఉంటారు. జైలు శిక్ష పడటంతో తన ఎమ్మెల్యే పదవిని అజాంఖాన్ కోల్పోయారు.

ఎంపి, ఎమ్మెల్యేల క్రిమినల్ కేసులపై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నేరచరిత మాజీ, తాజా ఎంపి, ఎమ్మెల్యేల కేసులపై విచారణ మళ్లీ వాయిదా పడింది. ఈ కేసు విచారణను త్వరితగతిన చేపట్టాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని మంగళవారం సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం విచారించి వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఉన్న కేసుల జాబితాలు, వాటిలో తీవ్రత ఉన్న కేసులు, గతంలో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల తరువాత పురోగతిపై ఇప్పటికే అమికస్ క్యూరీ నివేదిక దాఖలు చేసింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68